విశాలాంధ్ర
గోదావరి జిల్లా
కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

నేటి బంద్‌ను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - జగ్గంపేట : నేడు జరుగుతున్న దేశ వ్యాప్త విద్యా సంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని విద్యార్థి సంఘం నాయకులు కోరారు. జగ్గంపేట లోని ప్రభుత్వ, ప్రైవేటు స్కూల్స్, కాలేజీలను గురువారం మూసివేయాలని ఆయా యాజమాన్యాలకు నోటీసులు ఇచ్చినట్లు విద్యార్థి సంఘం నాయకులు మీడియాకు తెలిపారు. ఈ సంధర్భంగా యుటిఎఫ్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విద్యార్థి సంఘాల పిడిఎస్‌యు(విజృంభణ), ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు నాయకులు మాట్లాడుతూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్టీఏ) జాతీయస్థాయి పరీక్షలను నిర్వహించడంలో విఫలమైందని, తీవ్రమైన అవకతవకలు, వ్యత్యాశాలతో, భాద్యతరాహిత్యంతో పరీక్షలు నిర్వహించారని ఆరోపించారు. ప్రధానంగా నాలుగు డిమాండ్లతో బంద్‌ను నిర్వహిస్తున్నామన్నారు. ఎన్టీఏను రద్దు చెయ్యాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి దర్మేంద్ర ప్రధాన్ రాజీనామ చెయ్యాలని, నీట్ పరీక్ష విధానం రద్దు చేసేందుకు రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చెయ్యాలని, కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పరిక్షలను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలని, దేశ వ్యాప్తంగా పాఠశాలల మూసివేతను ఆపాలని, జాతీయ నూతన విద్యా విధానాన్ని రద్దు చెయ్యాలనే డిమాండ్లతో కొనసాగుతుందన్నారు. ఈ సమావేశంలో పిడిఎస్‌యు(విజృంభణ) జిల్లా కార్యదర్శి కె సతీష్, ఎస్ఎఫ్ఐ, జిల్లా నాయకులు అరుణ్ కుమార్, పిడిఎస్‌యు నాయకురాలు మయూరి, వెంకట్ పాల్గొన్నారు.

ఏఎంసీ చైర్మన్ పదవి జనసేనకేనా...

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గంలోని అల్లవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కోసం జనసేన పార్టీ గట్టిగా పోటీ పడుతోంది. అమలాపురం ఎమ్మెల్యేగా అయితాబత్తుల ఆనందరావు విజయంలో జనసేనది క్రియాశీలక పాత్ర కావటంతో జనసేనకు అల్లవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి జనసేనకు ఇవ్వటానికి ఎమ్మెల్యే ఆనందరావు సుముఖత వ్యక్తం చేసినట్టు ప్రచారం జరుగుతోంది. ఏఎంసి చైర్మన్ పదవి అంటే నియోజకవర్గంలో రెండవ ఎమ్మెల్యేగా పవర్ పాయింట్‌గా భావిస్తారు. దీనితో ఈ పదవికోసం ఆర్థికదన్ను అంగబలం పుష్కలంగా ఉన్న నాయకులు పోటీ పడతారు. అల్లవరం ఏఎంసి చైర్మన్ పదవి కోసం జనసేన పార్టీ నుండి రూరల్ మండలానికి చెందిన ఇద్దరు ఉద్దండ నాయకులు, టిడిపికి చెందిన సీనియర్ నాయకుడు నువ్వా నేనా అన్నట్లు పోటీ పడుతూ విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఏ వేమవరంకి చెందిన జనసేన సీనియర్ నాయకుడు రూరల్ మండల జనసేన అధ్యక్షుడు లింగోలు పండు, ఈదరపల్లికి చెందిన సీనియర్ నాయకుడు చింతపల్లి చిన్న, నడిపూడికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు అధికారి బాబ్జిలు ఈ పదవి రేసులో పోటీ పడుతున్నారు. ఇప్పటికే జనసేన నాయకులు క్యాడర్‌ని కలిసి మద్దతు కూడా గట్టుకున్న పండు, చిన్న, బాబ్జిలు ఎమ్మెల్యే ఆనందరావుతో పాటు టిడిపిలో ముఖ్య నాయకులు మెట్ల రమణ బాబు, సత్తిబాబు రాజు, దేసంశెట్టి లక్ష్మీ నారాయణ వంటి ముఖ్యులు బీజేపీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యాళ్ల దొరబాబు, మోకా వెంకట సుబ్బారావుల మద్దతు కూడగట్టడంలో నిమగ్నమయ్యారు. ముగ్గురూ ఆర్థికంగా స్థితిమంతులు కావటంతో ముగ్గురికి ప్రతిష్టకు పోయింది తమ నాయకుడు పదేళ్ళుగా పార్టీ కోసం ఎంతో కష్టపడి ముందుకు నడిపారని, చాలా వ్యయ ప్రయాసల కొర్చారని తమ నాయకుడుకే పదవి ఇవ్వటం న్యాయమని లింగోలు పండు వర్గీయులు పట్టుబడు తున్నారు. అయితే తాము ఆది నుండి జనసేన కోసం శ్రమించామని తమకే ఏఎంసి చైర్మన్ పదవి ఇవ్వాలని చింతపల్లి చిన్నా వర్గీయులు పట్టుబడుతున్నారు. కాగా టిడిపి సీనియర్ నాయకుడు నడిపూడికి చెందిన అధికారి బాబ్జి, అల్లవరం ఏఎంసి చైర్మన్ పదవి తనకే ఇవ్వాలని తాను అర్హుడినని గట్టిగా పట్టుబడుతున్నారు. ఏఎంసి చైర్మన్ పదవి వివాదం ముదిరి పాకాన పడింది. దీనికి కూటమి నాయకులే ఈ పిట్టపోరు తీరిస్తే తప్ప పరిష్కారం కానట్లుంది.

అధికారుల పనితీరుపై చినరాజప్ప ఆగ్రహం

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట మండల పరిషత్ సమావేశంలో పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప వివిధ శాఖల అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసినివాళులర్పించారు. ఈ సందర్భంగా చినరాజప్ప ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబుతో గత ఐదు సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా నేను ఉన్నప్పటికీ ప్రోటో కాల్ పాటించలేదని, విగ్రహాల ఆవిష్కరణ టైంలో సైతం నా పేరును రాయకపోవడం దారుణమని ఎప్పుడూ ఒకేలా ఉండవని రోజులు మారుతాయి అని అన్నారు. బొబ్బిరాడ సత్తిబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చినరాజప్పపాల్గొని వివిధ శాఖల అధికారుల పనితీరులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు పనితీరును మెరుగుపరచుకోవాలని సమస్యలు ఏమైనా ఉంటే దృష్టికి తీసుకురావాలని అందరూ అందుబాటులో ఉండాలని అభివృద్ధి దిశగా పనిచేయాలని అన్నారు. గత ఐదేళ్ల కాలంలో ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేగా నేను ఉన్నప్పటికీ ఇక్కడ సూపర్ ఎమ్మెల్యేగా వేరే వ్యక్తి వ్యవహరించి వ్యవస్థలను భ్రష్టు పట్టించారని అందుకే ఇప్పుడు ఇంటికి వెళ్లిపోయారని. ఇప్పుడు ప్రజలు ఎన్నుకోబడిన నిజమైన ఎమ్మెల్యేగా నేను వచ్చానని చినరాజప్ప అన్నారు. ఈ సమావేశంలో మండల పరిషత్ అధికారి, మండల రెవెన్యూ, అధికారి, ఆర్ అండ్ బి, మండల విద్యాశాఖ అధికారులు, వ్యవసాయ శాఖ , ఆర్డబ్ల్యూఎస్, సోషల్ వెల్ఫేర్, పంచాయతీరాజ్ అధికారులు ఎంపీటీసీలు, సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తా

రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : కళారంగానికి ఎనలేని సేవలు అందించడతో పాటు, ప్రజల అభ్యున్నతి కోసం ఎన్నో సేవా కార్యక్రమాల్లో పాల్గొని సేవలందించిన మహనీయులు కళామతల్లి ముద్దు బిడ్డ స్వర్గీయ ఎస్వీ రంగారావు ఆయన జయంతి సందర్భంగా వారికి నివాళులర్పించినట్టు రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. స్వర్గీయ విశ్వ నటన చక్రవర్తి నటసార్వభౌమ శ్రీ ఎస్వీ రంగారావు 106వజయంతి పురస్కరించుకొని స్థానిక గోదావరి గట్టున ఉన్న శ్రీ ఎస్వీ రంగారావు విగ్రహానికి రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ మంత్రి కం దుల దుర్గేష్ పూలమాల వేసి నివాళులు వేసి ఘనంగా అర్పించారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఎస్వీ రంగారావు వంటి మహనీయులు వారు సినీ రంగానికి వారు చేసిన ఎనలేని సేవలు, ఎన్నో సేవా కార్యక్రమాలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకంగా ఉండాలని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. మహనీ యులు చేసిన సేవా దృక్పథ కార్యక్రమాలను మనందరం నెమరు వేసుకుంటూ వారి బాటలోనే మనం ముందుకు సాగాలని ఆయన అన్నారు. సాంస్కృతికి పరంగా ఎంతో పేరుగాంచిన రాజమహేంద్రవరాన్ని మరింత పర్యాటక కేంద్రంగా అభివృద్ధిచేసి టూరిజం హబ్‌గా చేసేందుకు తన వంతు కృషి చేస్తానని మంత్రి అన్నారు. ధవలేశ్వరం గ్రామంలో శ్రీ ఎస్వీ రంగారావు 106వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి కందులు దుర్గేష్ పాల్గొని ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతి నిధులు, ఎస్వీఆర్ కల్చరల్ అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. .

పురూహుతికా అమ్మవారిని దర్శించుకున్న పవన్ కళ్యాణ్

విశాలాంధ్ర - కాకినాడ : రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బుధవారం పిఠాపురం ప్రముఖ శక్తిపీఠం శ్రీ పురూహుతికా అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. పిఠాపురం, ఉప్పాడ బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన వారాహి సభకు ముందు శ్రీ పాద గయ క్షేత్రానికి విచ్చేసిన పవన్ కళ్యాణ్‌కి దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ దుర్గా భవాని ఆధ్వర్యంలో అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. మొదట విఘ్నేశ్వరుడిని, శ్రీపాద శ్రీవల్లభుడిని, శ్రీ కుక్కుటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అర్చకులు అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించారు.

సమస్యలు తెలుసుకుంటూ ముందుకు...

సూరప్ప చెరువును, కోతకు గురైన ఉప్పాడప్రాంతాన్ని పరిశీలించిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : పిఠాపురం నియోజకవర్గం, నాగులాపల్లి ఏరియా రక్షిత మంచినీటి పథకం వాకతిప్పలో ఉన్న సూరప్ప చెరువును సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును ఉపముఖ్య మంత్రివర్యులు పవన్ కళ్యాణ్ అధికారులతో కలిసి పరిశీలించారు. నాబార్డు నిధులతో 22 ఎకరాల్లో నిర్మించిన ఈ ట్యాంకు ద్వారా యు కొత్త పల్లి మండల పరిధిలోని 54 గ్రామాలకు తాగునీరు అందిస్తున్నారు. బుధవారం ఉప్పాడ తీర ప్రాంత సందర్శనకు వెళ్తూ మార్గమధ్యంలో సూరప్ప చెరువును పరి శీలించారు. సమ్మర్ స్టోరేజీ ట్యాంకు, తాగు నీటిని శుద్ధపరిచే విధానం, ల్యాబ్‌లు పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాకినాడ కలెక్టర్ షాన్ మోహన్ సగిలి, ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, పిఠాపురం జనసేన ఇంఛార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్, జ్యోతుల శ్రీనివాస్, ఆర్‌బ్ల్యూఎస్ జేఈ సంధ్య తదితరులు ఉన్నారు.

సమస్యలు తెలుసుకుంటూ : గ్రామ గ్రామాన ప్రజలను కలుస్తూ వారి సమస్యలను పవన్ కళ్యాణ్ తెలుసుకుంటు కొనసాగారు. పిఠాపురం, నవకంద్రవాడ, వాకతిప్ప, యు కొత్తపల్లి తదితర గ్రామాల్లో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. దారి పొడుగునా ప్రజలు పవన్ కళ్యాణ్‌కి స్వాగతం పలుకగా అందరికీ అభివాదం చేసుకుంటూ ముందుకు కదిలారు. ఈ పర్యటనలో జడ్పీసీఈఓ శ్రీరామచంద్రమూర్తి, ఆర్‌బ్ల్యూఎస్ ఎస్ఈ ఎంవీ సత్యనారాయణ, డీపీవో కె భారతి సౌజన్య, ఆర్డీవో కిషోర్ పాల్గొన్నారు.

కరవు రహిత రాష్ట్రంగా మార్చేందుకు కృషి

- ఎత్తిపోతల ద్వారా సాగునీరు ప్రారంభించిన మంత్రి నిమ్మల

విశాలాంధ్ర - సీతానగరం : దేశాన్ని,ఆంధ్ర రాష్ట్రాన్ని కరవు రహితంగా మార్చాలంటే నదుల అనుసంధానమే మార్గమని, ఆ దిశగా ఏపీ ప్రభుత్వం కృషి చేస్తుందని ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండలంలోని పురుషోత్తపట్నం తోట వెంకటాచలం ఎత్తిపోతల పథకాలను జిల్లా కలెక్టర్ ప్రశాంతి ఆధ్వర్యంలో రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అధ్యక్షతన బుధవారం జరిగిన ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పంపులను స్విచ్ ఆన్ చేసి సాగు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సాగు నీటిపథకాలపై నిర్లక్ష్యంగా వ్యవహరించి నిర్వర్యం చేశారన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర జీవనాడైన పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో రివర్స్ టెండ రింగ్ పేరుతో మాజీ సిఎం జగన్ అస్తవ్యస్తంగా మార్చి కోలుకోలేని దెబ్బ తీశారనీ మండిపడ్డారు. నిపుణులు చెప్పిన వినకుండా పోలవరం అధోగతి పాలు చేసిన ఘనుడుగ జగన్ మిగిలిపోతా రని ఎద్దేవా చేశారు.అంత ర్జాతీయ నిపుణుల బృందం పరిశీలిస్తున్నారని, వారు ఇచ్చిన నివేదికను బట్టి ఏ సవాళ్లైన స్వీకరించి మన సిఎం చంద్రబాబు నాయుడు సారధ్యంలో ఆంధ్రప్రదేశ్ జీవనాడైన పోలవరాన్ని పూర్తి చేసి తీరుతామన్నారు. పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకానికి భూములు ఇచ్చిన రైతులకు సాధ్యమైనంత త్వరగా పరిహారం అందేటట్లు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సీఎం ఆదేశాలతో ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. మేము నొక్కే ప్రతీ బటన్ రాష్ట్ర భవిష్యత్తు కోసమే ఉపయోగ పడుతుందని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ రైతులకు ఏ విధమైన నష్టం జరగకుండా ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామన్నారు.

టీడీపీ ఇన్‌చార్జ్ బొడ్డు గైర్‌హాజరు : ఏపీ జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తొలిసారిగా నియోజకవర్గానికి విచ్చేశారు. వివిధ ఎత్తిపోతల పథకాలు ప్రారంభోత్సవానికి మంత్రి నిమ్మల తో పాటు జగ్గంపేట, ప్రతిపాడు ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, పరుపుల సత్య, ఎన్డీఏ కూటమి ముఖ్య నేతలు హాజరినప్పటికి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ ఇన్చార్జి బొడ్డు వెంకట రమణ చౌదరి గైహాజరు కావడం కొసమెరుపు.దీనిపై పలువురు మాట్లాడుతూ వ్యక్తిగత కారణాలు కారణమని, మరికొందరు ఆహ్వాన లోపాలే కారణమై వుండ వచ్చని భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ చైత్ర వర్షిణి, మేఘ పి ఎమ్ మురళీ కృష్ణ, ఎస్ఈ బి.ఏసు బాబు, ఈఈ పి.రంగారావు, డిఈ సీ ఎచ్ కోటేశ్వరరావు, జెఈ వినోద్, వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

లోకేష్‌ని కలసిన ఎమ్మెల్యే బండారు

విశాలాంధ్ర - ఆత్రేయపురం : కొత్తపేట నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్‌ని ఉండవిల్లి నివాసంలో బుధ వారం మర్యాదపూర్వకంగా కలి శారు. కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, వారి తనయుడు బండారు సంజీవ్. ఈ సందర్భంగా లోకేష్ నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ చాలా బావుందని ప్రశంసించారు. అదేవిధంగా కొత్తపేట నియోజకవర్గ అభివృద్ధికి అన్నివిధాలుగా సహకరిస్తానని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.

పంచాయతీ అవకతవకలపై విచారణ

విశాలాంధ్ర - సీతానగరం: రఘుదేవపురం గ్రామ పంచాయతీలో అవకతవకల ఆరోపణలపై డీఎల్‌పీఓ నాగలత విచారణ చేశారు. మండలంలో రఘుదేవ పురం గ్రామ పంచాయితీ పరిధిలో పెద్ద ఎత్తున నిధులు దుర్వినియోగం జరిగిందని ఆరోపణలుపై నోటీసులు జారీ చేసిన సంగతి అందరికి తెలిసిందే. అయితే దీనిలో ఒక పిటిషన్ కూడా దాఖలు చేశారు. దీనిపై బుధవారం డిఎల్‌పిఓ నాగలత, పిఓపిఆర్డికి విఎస్ఎస్ మూర్తి కలిసి పంచాయతీలో రికార్డులను పరిశీలించి, పిటిషన్, పంచాయతీ కార్యదర్శిల వద్ద స్టేట్‌మెంట్ తీసుకున్నారు. అనంతరం పంచాయతీ రికార్డులను స్వాధీనం చేసుకొని క్షుణంగా పరిశీలించడానికి రికా ర్డులను డిఎల్‌పిఓ కార్యాలయానికి తరలించారు. ఈ సందర్భంగా ఈఓపిఆర్‌డి మూర్తి విశాలాంధ్ర విలేకరితో మాట్లాడుతూ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి తదుపరి చర్యలు ఉంటాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈ చంద్రలీల, మాజీ ఉప సర్పంచ్ కాంద్రు శ్రీనివాస రావు, వార్డు మెంబర్ చుంద్రు సత్య ప్రసాద్, కార్యదర్శిలు అప్పారావు, రజశేఖర్ పాల్గొన్నారు.

సత్యనారాయణ రాజు సేవలు మరువలేనివి

విశాలాంధ్ర - సామర్లకోట : కామ్రేడ్ సిహెచ్ సత్యనారాయణ రాజు మృతి చెందడం కార్మిక వర్గా నికి తీరని లోటని, ఆయన సేవలు కార్మికులు మరవలేనివని సామర్లకోట ఆంధ్రప్రదేశ్ రిటైర్డ్ ప్రైవేట్ పెన్షనర్స్ అసోసియేషన్ నాయ కులు అన్నారు. సామర్లకోటలోని సీపీఎం కార్యాలయం పైన ఉన్న భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రంలో కామ్రేడ్ సత్యనారాయణ రాజు సంతాప సభను నిర్వహించారు. కాకరపల్లి రమణమూర్తి, కర్రి బాబురావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సభలో పలువురు వక్తలు మాట్లాడుతూ కామ్రేడ్ రాజు కార్మికవర్గానికి లబ్ధి చేకూరే విధంగా అనేక పోరాటాలు చేశారని, ఉపాధ్యాయుడిగా ఉపాధ్యాయ సంఘాల అభివృద్ధికి కృషి చేశారని, రిటైర్డ్ పెన్షనర్స్ తరపున ఢిల్లీలో సైతం అనేక ధర్నా కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అప్పారావు, వివిఎస్ఎన్ రెడ్డి, ఎలిశెట్టి రామదాసు, కెవి రమణ, జార్జ్ బర్నబోస్, కే కొండల రావు, ప్రభాకర్, సత్తిరాజు, సూర్యనారాయణ, భద్రరావు, శ్రీనివాస్, నాగేశ్వరరావు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

హత్రాస్ ఘటనపై చర్యలు తీసుకోవాలి : కర్నాకుల

విశాలాంధ్ర - జగ్గంపేట : ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని హత్రాస్ జిల్లా, రతిబాన్ పూర్ గ్రామంలో భోలే బాబా నిర్వహించిన సత్సంగ్‌లో జరిగిన విషాద సంఘటనపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు డిమాండు చేశారు. జగ్గంపేట శివారు రామవరం రంగవల్లి నగర్ లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి వీరాంజనేయులు మాట్లాడుతూ బోలే బాబా నిర్వహించిన సత్సంగ్ తొక్కిసలాటలో చనిపోయిన మృతులకు సంతాపాన్ని ప్రకటించారు. జరిగిన దుస్సంఘటనకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ బాధ్యత వహించి, రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ దుస్సంఘటనకు ప్రభుత్వం నిర్వాహకులు, పోలీస్ డిపార్ట్మెంట్ వైఫల్యం కొట్టొచ్చినట్టు కనపడుతుందన్నారు. మృతి చెందిన భక్తుల కుటుంబాలకు 50 లక్షలు, గాయపడిన వారికి 20 లక్షలు చొప్పున నష్టపరిహారం ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో ఏపీఆర్‌సిఎస్ నాయకులు డివిజన్ నాయకులు దేశెట్టి సురేష్, సోమరాజు, దేవి, అర్జున, కరుణ, ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో గోల్డ్ మెడల్స్

విశాలాంధ్ర - ఆత్రేయపురం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం గ్రామానికి చెందిన కిక్ బాక్సింగ్ విద్యార్థులు వివరాలు 36 కేజీల మ్యూజికల్ ఫామ్ ఏ భాగంలో తోటకూర నయన్ వర్మ గోల్డ్ మెడల్,క్రియేటివ్ ఫామ్ గోల్డ్ మెడల్ సాధించారు. 16 కేజీల విభాగంలో పాలపర్తి దీక్షిత రాజు మ్యూజికల్ ఫామ్ గోల్డ్‌మెడల్ క్రియేటివ్ ఫామ్ గోల్డ్ మెడల్ సాధించినట్లు కోచ్ లక్ష్మీ సందీప్ కిరణ్ తెలిపారు. రావులపాలెంలో మదర్ తెరెసా స్పోర్ట్స్ అండ్ సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో గ్రాండ్ మాస్టర్ టి అబ్బులు విద్యార్థులను అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర - రాజానగరం : మండలంలోని దివాన్ చెరువు నందు జాతీయ రహదారిపై బుధ వారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పినమరెడ్డి కొండలరావు(44) అక్కడిక్కడే మృతిచెందారు. బొమ్మూరు ఎస్సై శ్రీనివాసరావు తెలిపిన వివరాలు ప్రకారం గోకవరం మండలం తిరుమలయపాలెం గ్రామానికి చెందిన కొండలరావు ద్విచక్ర వాహనంపై దివాన్ చెరువు వద్ద పాలచర్ల వైపు నుండి శ్రీరాంపురం గ్రామం వైపు రహదారి దాటుతుండగా విశాఖపట్నం నుండి రాజమహేంద్రవరం వైపు వెళ్తున్న లారీ ఢీకొట్టడంతో ఈ ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో బండి తో సహా మృతుడు కొండలరావు లారీ కిందకి వెళ్లిపోవడంతో బలమైన రక్తపు గాయాలు కావడంతో అక్కడిక్కడే మృతిచెందారు.విషయం తెలుసుకున్న బొమ్మూరు ఎస్సై శ్రీనివాసరావు సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేసి కేసు నమోదు చేశారు.

ఎండీఓగా బాధ్యతలు స్వీకరించిన ఈవోపీఆర్డీ

విశాలాంధ్ర - ఉండ్రాజవరం: స్థానిక మండల పరి షత్ కార్యాలయంలో ఈఓపిఆర్డిగా విధులు నిర్వహిస్తున్న జేడీవీ ప్రసాద్ బుధవారం మండల పరిషత్ అధికారిగా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత ఎంపీడీవో కె నరేందర్ రెడ్డి వ్యక్తిగత కారణాలపై సెలవు తీసుకోగా ప్రసాద్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీపీ యల్లారీశ్వరి, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

వారాహి నవరాత్రి మహోత్సవాలు

విశాలాంధ్ర - అమలాపురం : వారాహి నవరాత్రి పూజా మహోత్సవాలు పురస్కరించుకుని స్థానిక విద్యుత్తునగర్లో శ్రీ ఆదిశేష నిలయములో బుధవారం సాయంత్రం 5 గంటలకు లింగోలు అన్నవరం (పండు) వారాహి అమ్మవారి ధ్వజం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉద్దీశపు చిన్నా, పితాని శ్రీనివాస్, పరసా ఈశ్వరరావు, దొరబాబు, అక్షయపాత్ర సభ్యులు పాల్గొన్నారు. రేపు ఉదయం లఘు సర్వతోభద్ర వేదికపై ముప్పై ముగ్గురు మర్మ దేవ తల ఆవాహన, శుక్రవారం సాయంత్రం 6 గం టలకు అఖండ హోమం ప్రారంభమై 16వ తేదీ ఆదివారం అర్ధరాత్రి మహా పూర్ణా హుతి నిర్వహిస్తామని సలాది సాయిరాం తెలిపారు.

అధికారులు అందుబాటులో ఉండాలి

కలెక్టర్ ప్రశాంతి

విశాలాంధ్ర- రాజమహేంద్రవరం రూరల్ : కార్యాలయ పని దినాలలో కలెక్టరేట్‌లో ప్రతి రోజు సా.3 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అందుబాటులో ఉండడం జరుగుతుందని తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి బుధవారం ఒక ప్రకటనలో తెలియ చేశారు. ఆ సమయంలో ప్రజలకు అందుబాటులో ఉండడంతో పాటు, ముఖ్యమైన అంశాలపై చర్చించేందుకు ప్రభుత్వ అధికారులకి అందుబాటులో ఉండడం జరుగుతుందని తెలియ చేశారు. కావున ఈ విషయాన్ని ప్రతీ ఒక్కరూ గమనించాలని పేర్కొన్నారు.

విద్యుత్ వోల్టేజీ సమస్యలను పరిష్కరించండి

విశాలాంధ్ర - ఆలమూరు : మండలంలోని చెముడులంక గ్రామంలో పలుచోట్ల విద్యుత్‌లో వోల్టేజీ సమస్యలతో స్థానికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కొత్తపేట నియోజకవర్గం బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షులు గుర్రపు కొత్తియ్య అన్నారు. సమస్య ఆయన దృష్టికి రావడంతో బుధవారం రామచంద్రపురం (ఏపీఈపిడిసి) డివిజనల్ ఆఫీసర్ వై విజయ్ ఆనంద్‌కి వినతి పత్రం అందజేశామన్నారు. క్రిందస్థాయి అధికారులకు సమస్యను విన్నవించినప్పటికీ ఫలితం లేదన్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అధికారులు హామీ ఇచ్చారని ఆయన అన్నారు.

ట్రిపుల్ ఐటీకి దుర్గారాధ ఎంపిక

విశాలాంధ్ర - సీతానగరం: ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని ట్రిపుల్ ఐటీకి ఎంపిక అయిందిని సీతానగరం పువ్వాడ సత్యమాంబ మోమోరియేల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సతీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా సతీష్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న ఒసిరెడ్డి వీర వెంకట దుర్గా రాధ చదువులో అందరికంటే ముందు ఉంటూ తరగతి గదిలో ఉపాధ్యాయులు బోధిస్తున్న పాఠాలను శ్రద్ధతో విని అవపోసన పట్టి ట్రిపుల్ ఐటీలో ఎంపికైందని అన్నారు. ఉపాధ్యాయులు సూర్యకుమారి, విశాలాక్షి, నిర్మల కుమారి, బ్రహ్మాజీ, తమ్మయ్య, ముస్తఫా, శ్రీనివాస్, ఉమాదేవి, సరళ అభినందించారు.

క్లారినెట్ విద్వాన్ తిరుమలరావుకు సన్మానం

విశాలాంధ్ర- తాళ్లపూడి : తాళ్లపూడి మండలానికి చెందిన ప్రముఖ బ్యాండ్ ట్రూప్ తుమ్మిది భద్రం మనవడు, ట్రంపెట్ వీరపండు కుమారుడు ప్రముఖ క్లారినెట్ విద్వాన్ టి.తిరుమల రావుకు ఆయన శిష్య బృందం అధ్వర్యంలో సన్మానం జరిగింది. ఈ సందర్బంగా తిరుమలరావుకు సుమారు 17 ప్రాంతాల్లో ఉన్న శిష్య బృందం పెరవలి సత్యనారాయణ, అన్నవరపు రాంబాబు, మనోహర్, ర్యాలీ శ్రీను రామేశ్వరపు వంశీ తదితరులు షేక్ లాల్ బ్యాండ్ అత్తిలి ఆధ్వర్యంలో బ్రహ్మాండంగా ఊరేగింపు అనంతరం కల్యాణ మండపంలో క్లారినెట్ అద్దకు సువర్ణ అనుసును బహూకరించారు. కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేస్వర రావు, తాళ్ళపూడి మాజీ సర్పంచ్ నామన పరమేశ్వరావు , వ్యాపార ప్రముఖులు సింహాద్రి జనార్దన్, బాబులు, సూరిబాబు తదితరులు తిరుమలరావును ఆశీర్వదించారు.

పాత్రికేయులు శ్రీనివాసరెడ్డికి ఎమ్మెల్యే పరామర్శ

విశాలాంధ్ర - పెదపూడి : ఇటీవల రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్రగాయాలైన అనపర్తికి చెందిన సీనియర్ పాత్రికేయుడు కర్రి శ్రీనివాసరెడ్డిని బుధవారం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పరామర్శించారు. శ్రీనివాసరెడ్డి త్వరగా కోలుకోవాలని రామకృష్ణారెడ్డి ఆకాంక్షించారు. ఎమ్మె ల్యే వెంట టీడీపీ మండల అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు (శ్రీను), సిరసపల్లి నాగేశ్వరరావు, సత్తి దేవ దానరెడ్డి, వర్తకసంఘం నూతన అధ్యక్షుడు వెంకటరామారెడ్డి, కోశాధికారి మేడపాటి అన్నవరం, ప్రకాశ రెడ్డి, ఓగి రెడ్డి రాధ, కర్రి రామకృష్ణారెడ్డి, చావలి శ్రీనివాస్, నందం శ్రీనివాస్, పలువురు పాత్రికేయులు, పార్టీల నాయకులు ఉన్నారు.

డ్వాక్రా మహిళలకు అందని ఆసరా

విశాలాంధ్ర - కరప : ప్రభుత్వం డ్వాక్రా మహిళా పొదుపు సంఘాలకు వైయస్సార్ ఆసరా రుణమును మంజూరు చేశారు. మండలంలో ఇంకా కొన్ని గ్రామాలకు రుణం అందించకుండా యానిమేటర్లు, వివోఏలు, తమ చేతివటం చూపిస్తున్నారని కోరాడ, పెద్దకొత్తూరు, అరట్లకట్ట, తదితర గ్రామాలకు చెందిన మహిళలు ఆవేదన చెందుతున్నారు. ఆసరా సొమ్మును ఇంకా ఎకౌంట్లో వేయ కుండా కాలయాపన చేస్తూ బ్యాంకులో చుట్టూ తిప్పుతూ డ్వాక్రా మహిళలను మభ్యపెడుతున్నారని మహిళలు ఆవేదన చెందుతున్నారు. దీనిపై జిల్లా అధికారులు చొరవ చూపాలని కోరుతున్నారు.

దస్తావేజులు పోయినవి

మలకపల్లి గ్రామం కుంటముక్కల శ్రీ బుచ్చి వెంకట రామలింగ వరప్రసాద్ చౌదరి అను నేను నాయొక్క దస్తావేజులు నెంబరు 172/1973 ఒరిజినల్ దస్తావేజులు ది. 15-6-2024వ తేదీన మలకపల్లి గ్రామంలో ఇంటినుండి తాళ్ళపూడికి జిరాక్స్ కాపీల కొరకు వెళ్తుండగా మార్గమధ్యలో పడిపోయినవి. సదరు దస్తావేజులు ఎవరికైనా దొరికినయెడల ఈ క్రింది అడ్రసుకు అందజేయగలరు.

కె.ఎస్.బి.వి.ఆర్. ప్రసాద్ చౌదరి,
సి/ఓ. ఉండి సూరిబాబు, బి.ఎ., బి.ఎల్., అడ్వకేట్,
శ్రీనివాసపురం, కొవ్వూరు,
తూ.గో.జిల్లా. సెల్ : 9491713637

CHANGE OF NAME

I, IYYAPU KESAVARAO, S/o. KURMA RAO, Resident of D. No. 33-1-23, Town Hall Road, Syamalamba Temple , Rajahmundry (Urban),East Godavari District, A.P-533101. I have changed my name from IYYAPU KESAVA (Old name) To IYYAPU KESAVARAO (New name) for all Practical Purposes

NOTICE

IN THE HON'BLE COURT OF THE III ADDL SENIOR CIVIL JUDGE : VIJAYAWADA
I.A.NO. 311 /2023
IN O.S.No. 242 / 2023

Between:
1.Kota Venkata Durga Prasad
2.Kammili Naga Sowmika
...Petitioner/Plaintiffs
AND
Tetali Konda Reddy
...Respondent/Defendant

TO:
Tetali Konda Reddy, S/O Anjaneya Reddy, Door No.8-154, Mahendravada, Anaparthi Mandal, East Godavari District.

The above named plaintiff filed the above suit against you for the petition For temporary injunction restraining the respondent/defendant his men, personnel, agents, servants, family members etc., from ever interfering with her peaceful possession and enjoyment in the plaint schedule property and the suit was posted to 19-07-2024 for your appeatnce. You have have to attend at 10.30AM on that day before the above said Hon'ble court in person or through advocate, failing which the above petition will be decide setting you exparte.

(By Order Of The Court)
Shaik. Azghar, Advocate,
Bhavanipuram, Dargha,
Vijayawada-12
VIJAYAWADA.
Dt.03-07-2024

NOTICE

IN THE HON'BLE COURT OF THE III ADDL SENIOR CIVIL JUDGE : VIJAYAWADA
I.ANO. 310 /2023
IN O.S.No. 242 / 2023

Between:
1.Kota Venkata Durga Prasad
2.Kammili Naga Sowmika
...petitioner/Plaintiffs
AND
Tetali Konda Reddy
...Respondent/Defendant

TO:
Tetali Konda Reddy, S/O Anjaneya Reddy, Door No.8-154, Mahendravada, AnaparthiMandal, East Godavari District.

The above named plaintiff/ petitioner filed the above petition against you For not to alienating the plaint schedule property to third parties by way of sale, gift, mortgage etc. and the suit was posted to 19-07-2024 for your appearance. You have have to attend at 10.30AM on that day before the above said Hon'ble court in person or through advocate, failing which the above petition will be decide setting you exparte.

(By Order Of The Court)
Shaik. Azghar, Advocate,
Bhavanipuram, Dargha,
Vijayawada-12
VIJAYAWADA.
Dt.03-07-2024

NOTICE

IN THE HON'BLE COURT OF THE III ADDL SENIOR CIVIL JUDGE : VIJAYAWADA
O.S.No. 242 / 2023

Between:
1.Kota Venkata Durga Prasad
2.Kammili Naga Sowmika
...Plaintiffs
AND
Tetali Konda Reddy ...Defendant

TO :
Tetali Konda Reddy, S/O Anjaneya Reddy, Door No.8-154, Mahendravada, Anaparthi Mandal, East Godavari District.

The above named plaintiff filed the above suit against you for the suit For permanent injunction and the suit was posted to 19-07-2024 for your appearance. You have have to attend at 10.30AM on that day before the above said Hon'ble court in person or through advocate, failing which the above petition will be decide setting you exparte.

(By Order Of The Court)
Shaik. Azghar,
Advocate,
Bhavanipuram, Dargha,
Vijayawada-12
VIJAYAWADA.
Dt.03-07-2024

ఎమ్మెల్యే బొలిశెట్టి నివాసం వద్ద ప్రజా దర్బార్

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం : ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ నివాసం వద్ద బుధవారం ఉదయం నుంచి ప్రజా దర్బార్ నిర్వహించారు. తాడేపల్లి గూడెం నియోజకవర్గం నుంచి వందలాదిగా వచ్చిన ప్రజలు వారి సమస్యలను చెప్పుకుంటూ పరిష్కారం కోసం అభ్యర్థించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మున్సిపల్ అధికారులను, పోలీస్ అధికారులను రప్పించి వారి సమస్యలు వెంటనే పరిష్కారం చేసే దిశగా అడుగులు వేశారు. చిన్న చిన్న సమస్యలు ఉంటే వాటికి వాయిదాలు లేకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా పట్టణంలోని మంచినీరు, పారిశుధ్యం, గత ప్రభుత్వం కేటాయించిన కాలనీలో సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పట్టణ సీఐ సుబ్రహ్మణ్యం, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, ఇతర శాఖల అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

వస్త్ర సంచుల పంపిణీ

విశాలాంధ్ర-నరసాపురం : స్థానిక శ్రీవై ఎన్ కళాశాల సామాజిక సేవా కేంద్రం ఆధ్వర్యంలో అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవం ఘనంగా నిర్వహించి ప్రజలకు వస్త్ర సంచులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతపల్లి కనకారావు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణ కాలుష్యంబాగా పెరిగి వాతావరణంలో అనేక మార్పులు జరిగి ఎల్ నినో ప్రభావానికి లోనవుతుందన్నారు. భూగర్భమంతా పాడైపోతుందని, నీరు క్రిందికి పోకుండా వ్యర్థ జలాలలో కలసి పోతున్నాయని, అంతర్భూజలం అడుగంటి పోతున్నాయని, రానున్న కాలంలో నీటికి, ఆక్సిజన్ కి కొరత ఏర్పడుతుందని, కావున ప్రతీ ఒక్కరూ ప్లాస్టిక్ కవర్లను వాడకుండా వస్త్ర సంచులను వాడాలని, ప్రజలలో అవగాహనను తీసుకు రావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ అడ్వైజర్ ఆర్. వి.సుబ్బారావు, కళాశాల డీన్ డా గంధంశ్రీ రామకృష్ణ, కాలేజీ స్టాఫ్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

మెకానిక్‌ల న్యాయమైన కోరికలు తీరుస్తాం

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం : మెకానిక్‌ల న్యాయమైన కోరికలు తీర్చడానికి తాను ఎప్పుడూ అండగా ఉంటానని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక ఎస్వీఆర్ సెంటర్ నందు ప్రపంచ మెకానిక్‌ల దినోత్సవం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెకానిక్‌లకు ప్రస్తుతం టెక్నాలజీ పెరుగుతున్న సందర్భంలో నూతన టెక్నాలజీ పై శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందని కలెక్టర్ తో మాట్లాడి వారికి స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ద్వారా ప్రస్తుతం వచ్చిన మోటార్ వెహికల్స్ మరమ్మత్తుల శిక్షణ ఇప్పిస్తామన్నారు. రాబోయే రోజుల్లో మెకానిక్ లో ఏ అవసరం వచ్చినా తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మెకానికల్ సంఘ అధ్యక్షులు కొమ్మిశెట్టి వెంకటరాజు, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ పసుపులేటి సత్యనారాయణ, నల్లమోలు మోహన్, మరియు ఉమ్మడి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సిపిఎఫ్ ఫ్యాక్టరీ ఉద్యోగ, కార్మికుల నిరసనలు

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం మండలం సరిపల్లె గ్రామంలో సిపిఎఫ్ ప్రైవేట్ లిమిటెడ్ ఫీడ్ మిల్లు చేపలు, రొయ్యలు మేతల తయారీ పరిశ్రమ వద్ద పని చేసే ఉద్యోగులు కార్మికులు బుధవారం సరిపల్లి ఫ్యాక్టరీ వద్ద ఉద్యోగ కార్మికులు నిరసన తెలిపారు. ఉద్యోగ కార్మికులు న్యాయం జరిగే వరకు ఆందోళన చేపడతామని ఇప్పటికైనా యాజమాన్యం దిగివచ్చి ఉద్యోగ కార్మికులు వారికి న్యాయం జరిగేలా చూడాలని డీసీఎల్ తో చర్చలు జరిపారు. 26 రోజు గా నిరసనను తెలిపినప్పటికీ యాజమాన్యంలో ఏ విధమైన మార్పు రాకపోవడంతో ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఉద్యోగులు కార్మికులు ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు. మూసిన ఫ్యాక్టరీని వెంటనే తెరిపించాలని ఉద్యోగులకు కార్మికులకు ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ కార్మికులు మహిళా కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మోటార్ సైకిల్ మెకానిక్‌లకు ప్రోత్సాహం

విశాలాంధ్ర -భీమవరం: మోటార్ సైకిల్ మెకానిక్‌లకు విద్యుత్ తదితరాలపై సబ్సిడీలు రాయితీలు ఇచ్చి ప్రోత్సహిస్తామని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. ప్రపంచ మెకానిక్స్ డే కార్యక్రమాన్ని మోటార్ సైకిల్ మెకానిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కిషోర్ థియేటర్ వద్ద బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంతో ఆలోచనలతో సరికొత్త ప్రయోగాలు చేసే వాళ్ళే మెకానిక్స్ అని, అటువంటి వారు ఇప్పుడు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, విద్యుత్ లో కూడా రాయితీ కల్పిస్తామన్నారు. మోటార్ వెల్ఫేర్ యూనియన్ ముందుకు వస్తే అర్హులైన వారందరికీ పింఛన్లు అందజేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం అసోసియేషన్ సభ్యులు భవనం నిర్మాణానికి సహకారం అందించాలని వినతి పత్రాన్ని అందించారు. ఏఎంసి మాజీ చైర్మన్ చిలుకూరి నరసింహరాజు భవన నిర్మాణానికి రూ 50 వేలు అందిస్తామని ఎమ్మెల్యేకు తెలిపారు. కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షుడు చెన్నమల చంద్ర శేఖర్, ఏఎంసి మాజీ చైర్మన్లు కోళ్ల నాగేశ్వరరావు, ఇందుకూరి రామలింగరాజు, చిలుకూరి నరసింహరాజు, మెరగాని నారాయణమ్మ, అసోసియేషన్ అధ్యక్షులు బందెల హనుమంత్, కార్యదర్శి ముమ్మన విజయ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ తోట కిరణ్ కుమార్, గదాల వీరభద్రరావు, కోశాధికారి బిఎస్ వి ప్రసాద్, జాయింట్ సెక్రటరీ గెద్ద రామారావు, చెన్ను చంటి, భీమల శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల ఆధ్వర్యంలో పాలాభిషేకం

విశాలాంధ్ర -భీమవరం: దివ్యాంగులకు పింఛన్లు పెంపును హర్షిస్తూ పట్టణ దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం వీరమ్మ పార్కు వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తామన్నారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే, టిడిపి నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పట్టణ దివ్యాంగుల సంఘం అధ్యక్షులు దిడ్ల సురేష్ , కాగిత వెంకన్న , కె.అప్పారావు ,దాట్ల వీర్రాజు , టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారధి, జనసేన పట్టణ అధ్యక్షులు చెనమల చంద్రశేఖర్, ఏ.ఎం.సి చైర్మన్ ఇందుకూరి రామలింగరాజు, మాజీ మునిసిపల్ చైర్మన్ మెరగాని నారాయణమ్మ , ఎన్టీఆర్ బాలకృష్ణ అభిమాన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఉంగుటూరు మండల సమావేశం రసాభాస

విశాలాంధ్ర- ఉంగుటూరు : ఉంగుటూరు మండల ప్రజా పరిషత్ సమావేశం బుధవారం రసాభాసగా సాగింది. సమావేశానికి ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి అధ్యక్షత వహించారు. సభ ప్రారంభంలో సజావుగా సాగుతుండగా పంచాయతీరాజ్ డిఈ ఉప్పలపాటి శ్రీనివాస్ మండలంలో సచివాలయ భవనాలు,ఇతర భవనాల నిర్మాణాల గురించి వివరించారు. తల్లాపురం, కాకర్లమూడి గ్రామాల సర్పంచులు పసుపులేటి నరసింహారావు, కేవీ సత్యనారాయణ మాట్లాడుతూ మా గ్రామంలో సచివాలయ భవనాలు అసంపూర్తిగా ఉన్నా పట్టించుకోలేదని పంచాయతీరాజ్ డిఇ శ్రీనివాస్ ను ప్రశ్నించారు. ఈ భవనాలు నిర్మాణాలలో సర్పంచులు శ్రద్ధ కనబరచ లేదని పరోక్షంగా సర్పంచులను విమర్శించడంతో ఆ అధికారి వలన సభ రసాభాసగా సాగింది. భవనం నిర్మాణ విషయంలో గాని, మీరు పరిశీలించినప్పుడు గాని మాకు ఎప్పుడైనా సమాచారం ఇచ్చారా, ఈ సభలో ఆ భవనాల విషయం మేము అనేకసార్లు చెప్పినా పట్టించుకోలేదు. ఇప్పుడు మాపై భవనాల నిర్మాణంలో శ్రద్ధ చూపలేదని పేర్కొనడం మమ్మల్ని అవమాన పరిచారని ఆ సర్పంచులు సభలో ప్రశ్నలు వర్షం కురిపించారు.

వేదిక మీద ఉన్న వైసీపీ ప్రజా ప్రతినిధులు పై టిడిపి నాచుగుంట ఎంపీటీసీ గంటా ఉషారాణి, కైకరం ఎంపీటీసీ కృష్ణవేణి సభలో ఆవేశంగా మాట్లాడారు. ఒక దశలో మాటలు యుద్ధం జరిగింది.

రెచ్చిపోయిన టిడిపి ప్రజాప్రతినిధులు

మండల సమావేశానికి ఎమ్మెల్యే వచ్చాక వేదిక మీద ఉన్న ప్రజా ప్రతినిధులు మాట్లాడుతుండగా తెలుగుదేశం ప్రజాప్రతినిధులు అడ్డు తగిలారు. అభివృద్ధిలో మీరు టిడిపి ప్రజాప్రతినిధులను చిన్న చూపు చూశారని, అభివృద్ధి పనులు కోసం ఈ సభలో మీకు వినతి పత్రాలు ఇచ్చినా పట్టించుకోలేదని టిడిపి ప్రజా ప్రతినిధులు మండి పడ్డారు. మేము ఇచ్చిన వినతి పత్రాలను బుట్ట దాఖలు చేసిన విషయం మీకు తెలియదా అన్నారు. అధికార టీడీపీ ప్రజా ప్రతినిధులు వేదిక మీద ఉన్న వైసీపీ ప్రజా ప్రతినిధులపై విమర్శలు చేస్తున్న సభలో మెజార్టీ బలం ఉన్న వైసీపీ ఎంపీటీసీలు మౌనంగా ఉండి పోయారు.

వైసీపీకి చెందిన టిడిపి, వైసిపి ప్రజా ప్రతినిధుల మధ్య మాటలు యుద్ధంతో పాటు, గందరగోళం సాగింది. సభలో బలం లేకపోయినా టిడిపి అధికారంలోకి రావడంతో టిడిపి ప్రజాప్రతినిధులు రెచ్చిపోయారు.

ఇది ప్రజా ప్రభుత్వం : ఎమ్మెల్యే ధర్మరాజు

పార్టీలతో సంబంధం లేకుండా గ్రామాలను అభివృద్ధి చేస్తానని ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిప తొలిసారిగా మండల సమావేశంలో పాల్గొన్నారు. ఎన్నికల వరకే పార్టీలని ఎన్నికల తర్వాత మనమంతా ఒకటేనని, గ్రామాల అభివృద్ధిపై దృష్టి పెట్టి ప్రజల మన్ననలను పొందాలన్నారు. శాఖల వారీగా మండల సమావేశంలో ఆయన సమీక్షించారు.

సమావేశంలో వేదికపై ఎంపీడీవో శర్మ, తహసీల్దార్ కే శివయ్య, జెడ్పీటీసీ సభ్యురాలు జయలక్ష్మి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు సింగిరెడ్డి సూర్యనారాయణ, మేడవరపు ఈశ్వరి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పుటేరు మొగ పూడికతీత పనుల నివేదికను సమర్పించాలి

కలెక్టర్ నాగరాణి

విశాలాంధ్ర -మొగల్తూరు: ఉప్పుటేరు మొగ పూడిక తీత పనులకు సంబంధించి తక్షణం ప్రతిపాదనలు తయారుచేసి సమర్పించాలని జిల్లా కలెక్టర్ సి.నాగరాణి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

బుధవారం మొగల్తూరు మండలం మోళ్ళపర్రు వద్ద ఉప్పుటేరు ఏటి మొగ సముద్రంలో కలిసే ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ సి. నాగరాణి పరిశీలించారు. ఆకివీడు మండలం దుంపగడప నుండి 64 కిలోమీటర్లు ప్రవహించి మొగల్తూరు మండలం మోళ్ల పరువు వద్ద సముద్రంలో కలిసే ఈ ఉప్పుటేరు పరివాహక ప్రాంతన్ని క్షేత్రస్థాయిలో సంబంధిత శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. సుమారు ఎనిమిది లక్షల ఎకరాల పరివాహక ప్రాంతం నుండి వచ్చిన మురుగు వర్షపు నీటిని ఉప్పుటేరు ద్వారా ప్రవహించి కొల్లేరు సరస్సు అవుట్లెట్ బయటకు ప్రవహించే ఏకైక ద్వారం ఉప్పుటేరని అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఉప్పుటేరు మొగ పూర్తిగా ఇసుక మేటలతో పూడుకు పోవటం వలన వర్షాకాలంలో దీని పరివాహక ప్రాంత ఆయకట్టు ముంపుకు గురి అవుతుందని డ్రైనేజీ శాఖ అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ ఏటి మొగ దగ్గర పూడికతీత పనులకు సంబంధించి తక్షణం ప్రతిపాదనలను తయారుచేసి సమర్పించాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ సి నాగరాణి ఆదేశించారు.

ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ వెంట ఆర్డీవో అచ్యుత అంబరీష్, డ్రైనేజీ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం వి వి. కిషోర్, డి ఈ పి .సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఏ ఈ లు ఎం దుర్గారావు, రమ్య రాధిక, నరసాపురం తహసీల్దార్లు ఎన్ ఎస్ ఎస్ ప్రసాద్,మొగల్తూరు తహసీల్దారు బి ఆర్ ఎస్ భాస్కర్, తదితరులు ఉన్నారు.

ఆశ్రమ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు కలెక్టర్ తనిఖీ

విశాలాంధ్ర-బుట్టాయిగూడెం: తల్లిదండ్రులు తమ పిల్లలకు విద్యాబోధనలు ఇప్పించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అన్నారు. బుధవారం బుట్టాయిగూడెం మండలం రామనర్సాపురంలో ప్రభుత్వ పాఠశాల అంగన్ వాడీ కేంద్రాల పనితీరును కలెక్టర్ కె.వెట్రిసెల్వి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యద్వారానే అభివృద్ధి సాధ్యమని ప్రతి పేదకుటుంబం పేదరికం నుండి వచ్చేందుకు తమ పిల్లలను విద్యావంతులుగా చేయాలని కలెక్టర్ అన్నారు. పిల్లల తరగతి గదికి వెళ్లి పిల్లలకు అందిస్తున్న విద్యాబోధనలపై ఆరా తీశారు. పిల్లలతోటి కలెక్టర్ స్వయంగా తరగతిలోని బ్లాక్ బోర్డుపై లెక్కలకు సంబంధించిన ప్రశ్నలను అడిగి పిల్లల నుంచి జవాబులను రాబట్టారు. అలాగే పిల్లలకు అందిస్తున్న మధ్యాహ్నం భోజన పథకం, స్కూలు యూనిఫారాలు, ఉచిత పుస్తకాల పంపిణీ, త్రాగునీరు, తదితర అంశాలపై సంబంధిత పాఠశాల ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్య విషయంలో అప్రమత్తంగా ఉండాలని పాఠశాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యతనివ్వాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం గ్రామ ప్రజలతో వారి సమస్యలను పాఠశాల, అంగన్వాడీ కేంద్రం పనితీరును, పారిశుధ్యం నిర్వహణ, వైద్యసేవలు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ గ్రామ ప్రజలతో మమేకమై వారినుండి సమాచారాన్ని తెలుసుకున్నారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు ఇచ్చేది తరగనిఆస్తి విద్యేనని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అన్నారు. పిల్లలను బాల కార్మికులుగా కాకుండా విద్యావంతులుగా తీర్చిదిద్దాలని కలెక్టర్ తెలియజేశారు. ఈ తనిఖీలో పాఠశాలలో పారిశుధ్యాన్ని పరిశీలించారు. తదుపరి రాజానగరం గ్రామంలోని జీటీడబ్ల్యూ బాలికల ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలో పారిశుధ్యం మెరుగుకు చర్యలు తీసుకోవాలని కలుషితమైన త్రాగునీరు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండాలని, వేడి ఆహార పదార్థాలను ఎప్పటికప్పుడు పిల్లలకు అందించాలని, నాణ్యతగల విద్యతోపాటు ఉత్తీర్ణత శాతం పెరిగే విధంగా ఉపాధ్యాయులు, స్కూల్ ప్రిన్సిపాల్ పిల్లలకు విద్యాబోధనలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట పివో ఐటిడిఏ యం. సూర్యతేజ, ఆర్డీఓ కె. అద్దయ్య, మండల తహశీల్దార్లు, మండల విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అల్లూరి సీతారామరాజు జీవితం నేటి తరానికి ఆదర్శం

విశాలాంధ్ర-ఏలూరు: స్థానిక అల్లూరి సీతారామరాజు స్టేడియంలో మార్నింగ్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు 127 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు ఆవిష్కరించి వారి చేసిన ధైర్య, సాహసాలను అధ్యక్షులు ఎస్.ఎం అక్బర్ వివరించారు. ఏ వి ఆర్ విజ్ఞాన కేంద్ర కార్యదర్శి గుడిపాటి నరసింహారావు, మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు పశ్చిమగోదావరిలో జన్మించినప్పటికీ తూర్పుగోదావరి జిల్లా విశాఖపట్నం జిల్లా మన్య ప్రాంతంలో ఎక్కువ జీవించి అక్కడున్న ప్రజలను,గిరిజనులను చైతన్యవంతం చేసి 1922 - 24 వరకు అలుపెరగని మన్య పోరాటానికి సీతారామరాజు నాయకత్వం వహించారని అన్నారు. సెక్రెటరీ నాగ వి విగ్నేశ్వర రావు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు 1897లో జన్మించి 1924లో చనిపోయారు.వారు కేవలం 27 సంవత్సరాల జీవితంలో ఎంతో ప్రతిభ శీలిగా, ధైర్యానికి,త్యాగానికి, మారుపేరుగా తెలుగు వాళ్ళందరూ గర్వపడే ఆదర్శ జీవితం గడిపారని అన్నారు. సీనియర్ వాకర్ కట్ట సత్యనారాయణ, మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు 127 వ జయంతి సందర్భంగా 127 సంఘాలు కలిసి 127 చోట్ల స్కూల్స్,కాలేజీలు,గ్రౌండ్స్, కోచింగ్ సెంటర్లు,పని ప్రదేశాలలో ఈ వారంలో సభలు జరిపి కార్యక్రమాన్ని చేపట్టామని కార్యక్రమానికి అందరూ భాగస్వాములై ప్రోత్సాహం అందించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్.ఎన్ జగదీష్ న్,ఎస్.కే సత్తార్,లాలు సాహెబ్, సామాజికవేత గొంతిన రామకృష్ణ, మాధవరావు,జంపా సూర్యనారాయణ, ఎస్.టి. ఓ శ్రీనివాసరావు, కొమ్మ నాగరాజు,జల్లా వీరభద్ర రావు, మురళి,రవి,మహిళా అధ్యక్షులు కర్రి అరుణ, మేరీ మాణిక్యం, శోభారాణి, రమా సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ పేదలకు విష్ణు కుమార్ రాజు క్షమాపణ చెప్పాలి

విశాలాంధ్ర-టి నరసాపురం: గ్రామీణ పేదలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి శాసన సభ పక్షనేత విష్ణుకుమార్ రాజు వారికి క్షమాపణ చెప్పాలని వైఎస్సార్‌సిపి ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.నిరీక్షణ రావు బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేసారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం వల్ల గ్రామీణ ప్రజలు సోమరిపోతుల్లా తయారయ్యారని,ఆ పథకాన్ని వెంటనే నిలుపుదల చేయాలని అనడాన్ని ఆయన తీవ్రంగా



ఏలూరులో వందే భారత్ రైళ్ళు హాల్ట్‌కు అనుమతి మంజూరు చేయండి

విశాలాంధ్ర-ఏలూరు: ఏలూరు రైల్వే స్టేషన్ లో వందే భారత్ రైళ్ళు నిలుపుటకు అనుమతిస్తూ ఆదేశాలు జారీ చేయాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి, రైల్వే బోర్డు చైర్మన్, సీఈఓ జయవర్మ సిన్హాకు ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్ వినతిపత్రం అందజేశారు. బుధవారం న్యూఢిల్లీలోని రైల్ భవన్ లో మంత్రి జయవర్మ సిన్హా ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు అందజేశారు. ఏలూరు ప్రజల సౌకర్యార్థం, ప్రజల ఆకాంక్ష మేరకు సికింద్రాబాద్ నుండి వైజాగ్ విజయవాడ మీదుగా వెళ్లే వందే భారత్ రైలు ఏలూరు రైల్వే స్టేషన్ లో నిలపడానికి అనుమతి కోరుతూ సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా చిరకాల స్వప్నమైన కొవ్వూరు-భద్రాచలం రోడ్డు రైల్వే లైన్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. 2012లో మంజూరైన 53 కిలోమీటర్లు పొడవు గల రైల్వే లైన్ తో హైదరాబాద్-విశాఖపట్నం మధ్య దూరం తగ్గి, ప్రయాణ సమయం రెండు గంటల వరకు తగ్గుతుందని ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు. ఈ రైల్వేలైన్ పూర్తయితే ఏలూరు జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గాల అభివృద్ధి కూడా దోహదపడుతుందని, కావున రైల్వే లైన్ పనులు వేగవంతం చేయాలని కోరారు. రైల్వే శాఖ మంత్రి జయవర్మ సిన్హా స్పందిస్తూ త్వరలో వందే భారత్ రైలు ఏలూరులో హాల్ట్ చేయడానికి చర్యలు చేపడతామని, కొవ్వూరు-భద్రాచలం రోడ్డు రైల్వే లైన్ నిర్మాణ పనులు త్వరలో జరిగేలా చూస్తానని హామీ ఇచ్చినట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు.

ఆక్వా రంగానికి నిరంతరం విద్యుత్ అందించాలి

విశాలాంధ్ర - కైకలూరు : గ్రామీణ ప్రాంతాలలో రైతులకు ఆక్వా రంగానికి నిరంతరం విద్యుత్ ను అందించాలని కైకలూరు శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ అన్నారు. ఆయన ఇంటివద్ద బుధవారం విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గ నాలుగు మండలంలో లోవోల్టేజి కాకుండా ఉండాలని ఆదేశించారు.ఆక్వా రైతులు,చేపల చెరువు ల రంగానికి నిరంతరం విద్యుత్ అందేల చర్యలు తీసుకోవాలనీ అధికారులను ఆదేశించారు.రానున్న వర్షాకాలం గ్రామాలలో అప్రమత్తం గా ఉండాలని, ప్రజలకు విద్యుత్ షాక్ కలగకుండా చూడాలని కోరారు. క్వాలిటీ మెటీరియల్ వాడాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు,తది తరులు పాల్గొన్నారు.

లేస్ సెంటర్ల ద్వారా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి : కలెక్టర్ నాగరాణి

విశాలాంధ్ర-నరసాపురం: లేస్ సెంటర్ల ద్వారా యువతకు ఉద్యోగ, ఉపాధ్యాయ అవకాశాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ సి. నాగరాణి పేర్కొన్నారు. బుధవారం నరసాపురం మండలం సీతారాంపురం (సౌత్) అలంకృతి లేసుపార్కును, రుస్తుంబాధ అంతర్జాతీయ లేస్ ట్రేడ్ సెంటరును పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టరు సి.నాగరాణి పరిశీలించారు. తొలుత లేసు పార్క్ మేనేజరు యస్.కుసుమ కుమారి పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. అనంతరం లేసు ఉత్పత్తికి సంబంధించిన వివరాలు జిల్లా కలెక్టరు అడిగి తెలుసుకున్నారు.ప్రతి రూమ్ లోని లేసు ఉత్పత్తులను అల్లికలు పరిశీలించి ఆమె ముగ్ధులయ్యారు.లేసు ఉత్పత్తులు మార్కెటింగు, వివిధ రకాల డిజైన్ లను అడిగి తెలుసుకున్నారు.లేసు అల్లికలు అల్లే మహిళలతో జిల్లా కలెక్టరు మమేకమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు.రవాణా, మార్కెటింగు, ఆధునిక టెక్నాలజీ డిజైన్లు, స్టాఫ్ సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టరు దృష్టికి తీసుకురాగా ఆమె సానుకూలంగా స్పందించారు. పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం అంటేనే లేస్ అని, లేసు ఉత్పత్తులంటేనే నరసాపురం అని జిల్లా కలెక్టరు అన్నారు. నరసాపురంకు లేసు అల్లికలు తయారీలో ప్రత్యేక ప్రాముఖ్యత ఉందని ఆ ప్రాముఖ్యత తగ్గడం, మార్కెటింగు రంగంలో ఉన్న సదుపాయాలను, క్రొత్త డిజైన్లు అందించడంలో లోపం వంటి అంశాలను గుర్తించడం జరిగిందని ఆమె అన్నారు. ఈ రంగంను అభివృద్ధి చేయడం మనందరి బాధ్యత అని, నరసాపురం ప్రాముఖ్యతను చాటి చెప్పేందుకు అందరు సమిష్టిగా కృషి చేద్దామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో యం.అచ్యుత్ అంబరీష్, డియార్డిఏ పిడి యం.యం.యస్. వేణుగోపాల్, తహశీల్దారు యస్.యస్.యస్. ప్రసాదు, అంతర్జాతీయ లేసు ట్రేడ్ సెంటరు నిర్వాహకులు కలవకొలను తులసీ రావు, తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థులు ఎన్నికల నియమాలను పాటించాలి

జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి

విశాలాంధ్ర-ఏలూరు: అభ్యర్థుల ఎన్నికల వ్యయానికి సంబంధించిన దస్త్రాలన్నీ ఎన్నికల ఫలితాలు ప్రకటించిన 30 రోజుల్లోగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ద్వారా ఎన్నికల కమిషన్ కు సమర్పించ వలసి ఉన్నదని జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వెల్లడించారు. సార్వత్రిక ఎన్నికలలో పార్లమెంటు, అసెంబ్లీ కి పోటీ చేసిన అభ్యర్థులు, వారి తరపున ఏజెంట్లు, నియోజకవర్గ రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో బుధవారం స్థానిక కలెక్టరేట్లో ని గోదావరి సమావేశ మందిరంలో అభ్యర్థుల ఎన్నికల వ్యయ నివేదికలపై ఎన్నికల కమిషన్ నియమించిన ఎన్నికల వ్యయ పరిశీలకులైన మేశారం గౌరవ్ మధుకర్, టి. జోర్డాన్ బూటియాతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ లావణ్య వేణి మాట్లాడుతూ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులంతా ఎన్నికల నియమ నిబంధనలను పాటించాల్సి ఉందన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే తదుపరి ఎన్నికలలో పోటీ చేసే అవకాశాలు కోల్పోతారని స్పష్టం చేశారు. వ్యయ పరిశీలకులు వ్యయ అకౌంట్లోలను నాలుగు రౌండ్లు సుటీన్చేయడం జరిగిందని తెలిపారు. ఫ్రూట్ ని అకౌంట్స్ పెండిన్సీ గురించి ,పార్లమెంటు, నియోజకవర్గాల వారిగా తెలియజేశారు. ఈ సమావేశంలో డిఆర్ఓ డి. పుష్పమణి, రిటర్నింగ్ అధికారులు ఎన్ఎస్ కె. ఖాజావలి, వై. భవానీ శంకరి, కె. భాస్కర్, ముక్కంటి, కలెక్టరేట్ ఎవో కె. కాశీవిశ్వేశ్వరరావు, సహాయ రిటర్నింగ్ అధికారులు, అభ్యర్థులు, వారి ఏజెంట్లు, పాల్గొన్నారు.

పొగాకు రైతుల సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లాలో ఉన్న పొగాకు రైతుల సమస్యలు పరిష్కరించాలని ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్ కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి సునీల్ బర్త్వల్ కు విజ్ఞప్తి చేశారు. బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి ని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ కలిసి పొగాకు రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. 2023 డిసెంబర్ లో వచ్చిన తుఫాను ప్రభావంతో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని వర్జీనియా పంటకు తీవ్ర నష్టాన్ని కలిగించిందని మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. వర్జీనియా పొగాకు పంట వ్యవసాయదారులకు గణనీయమైన ఆర్థిక నష్టాలను కలిగించిందని, రైతులు తిరిగి పొగాకు మొక్కలు నాటడం చేపట్టవలసి ఉందన్నారు. ఉత్పత్తి ఖర్చులు 30 శాతం నుండి 40 శాతం, ఉత్పాదకతలో తగ్గుదలతో రైతులు సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఫ్లూ-క్యూర్డ్ వర్జీనియా పొగాకు పై పెనాల్టీ మినహాయింపు, రైతుల తుఫాను ప్రభావం నుంచి కోలుకోవడానికి వారికి అదనకు పొగాకును విక్రయించడానికి అనుమతిని ఇవ్వాలని కోరారు. పొగాకులో కీలకమైన సల్ఫేట్ ఆఫ్ పటాస్ కి సబ్సిడీని అందించి, రైతులను ఆదుకోవాలని కోరారు. పొగాకు రైతులకు ఆర్థికంగా గిట్టుబాటు ధరలు అందే విధంగా కేంద్ర ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందించాలని, పొగాకు రైతులు ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

మొగల్తూరులో ప్రపంచ మెకానిక్స్ డే

విశాలాంధ్ర-మొగల్తూరు: ప్రపంచ మెకానిక్ డే సందర్భంగా శ్రీ బండి ముత్యాలమ్మ మోటార్ సైకిల్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సీతారాంపురం నేషనల్ హైవే వంతెన పైనుండి మొగల్తూరు మండలం ముత్యాలపల్లి వరకు ర్యాలీ చేరుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయకర్ మాట్లాడుతూ మెకానికర్స్ నిత్యం ఎంతో కష్టపడుతూ తమ కుటుంబాలను పోషించుకుంటారని వారికి ప్రభుత్వ పరంగా సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మండలంలోని మెకానిక్‌లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

డయేరియా రాకుండా చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం చిన రామచంద్రపురం 5 అంగన్వాడి కేంద్రంలో బుధవారం స్టాప్ డయేరియా అనే కార్యక్రమం పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గత నెల 1వ తేది నుండి 31వ తేదీ వరకు అవగాహన కార్యక్రమం డాక్టర్ పి.సంతోష్ నాయుడు పర్యవేక్షణలో జరిగింది. ఈ కార్యక్రమానికి హెల్త్ సూపర్వైజర్ సిహెచ్ పద్మజ విచ్చేసి మాట్లాడుతూ ప్రతి ఇంటిని ఆరోగ్య సిబ్బంది, అంగన్ వాడి కార్యకర్తలు కలసి డయేరియా పై ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, జింక్ మాత్రలు పై అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. కాచి చల్లార్చి నీరు తాగాలని, చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమములో మహిళా పోలీస్ సౌజన్య అంగనవాడి కార్యకర్త ఏ శాంతి కుమారి హెల్త్ అసిస్టెంట్ ఎ. కృష్ణ, ఎం పి హెచ్ ఎ ఆశ జ్యోతి ఏఎన్ఎం గుమ్మడి రమాదేవి ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీలో హోంమంత్రి అనిత

విశాలాంధ్ర - కాకినాడ : ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా పాలన సాగిస్తున్నారని పాయకరావుపేట నియోజకవర్గం పెద్ద గుమ్ములూరు గ్రామంలో ఆంధ్ర రాష్ట్ర హోం శాఖ మంత్రివర్యులు వంగలపూడి అనిత పెన్షన్ పండుగ కార్యక్రమం సభను ఏర్పాటు చేశారు. ఈసభలో మాట్లాడుతూ కూట మి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తొలి సంతకం మెగా డీఎస్సీ పైన, అలాగే ల్యాండ్ టైటిలింగ్ విధానం రద్దు, అవ్వ, తాతలకు వృద్ధాప్య పింఛన్ 3000 నుండి 4000 రూపాయలకు పెంచుతామని ఇచ్చిన హామీ మేరకు జూలై ఒకటో తారీఖున ఇచ్చిన మాట ప్రకారం చంద్రబాబు నాయుడు ఏ రోజైతే 4000 పెన్షన్ చేస్తానని అన్నారో అప్పటి నుండి బకాయి 3000 రూపాయలు అలాగే ప్రస్తుత నెల పింఛన్ 4000తో కలిపి మొత్తం 7000 రూపాయలు అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో అనిత మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఏవైతే హామీలను ఇవ్వడం జరిగిందో అవన్నీ త్వరలోనే నెరవేరుస్తామని ఖచ్చితంగా ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని రాబోయే ఐదు సంవత్సరాలలో ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి దిశగా దూసుకు వెళ్లడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట నియోజకవర్గ మండల అధ్యక్షులు, నియోజకవర్గ టిడిపి ప్రధాన కార్యదర్శి, మహిళ అధ్యక్షురాలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సభ్యుల రక్తదానం

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం లయన్స్ క్లబ్ సభ్యులు లయన్ వంకాయల రాజ పురుషోత్తం సతీమణి పుట్టినరోజు సందర్భంగా గవర్నమెంట్ హాస్పటల్‌లో రక్తదానం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు లయన్ రవణం వేణుగోపాలరావు మాట్లాడుతూ ముందుగా లయన్ వంకాయల రాజ పురుషోత్తం(రాజా) సతీమణి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇప్పటివరకు ప్రతి సంవత్సరం నాలుగు సార్లు రక్తదానం చేస్తూ ఈరోజు 50 మూడోసారి రక్తదానం చేసిన పురుషోత్తంని అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి లయన్ మద్దెల వెంకటేశ్వర రావు, కోశాధికారి లయన్ పొత్తూరి వెంకటపతిరాజు, డిస్టిక్ క్వెస్ట్ కోఆర్డినేటర్ లయన్ జంపన సుమన్ వర్మ ఎంజెఎఫ్, జోన్ చైర్ పర్సన్ లయన్ గోకవరపు మల్లికార్జున స్వామి, లయన్ చిక్కాల సతీష్, సుగ్గు గోపి, ఇతర లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

కిక్ బాక్సింగ్‌లో గోల్డ్ మెడల్స్

విశాలాంధ్ర - రావులపాలెం : జగ్గయ్యపేటలో జరిగిన రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మదర్‌తెరిసా స్పోర్ట్స్ అండ్ సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు గోల్డ్‌మెడల్ సాధించారు. మాస్టర్ వెంకటలక్ష్మి, కోచ్ లక్ష్మీ సందీప్ కిరణ్‌లు తెలిపారు. విజేతల వివరాలు కిక్ బాక్సింగ్ మ్యూజిక్ పామ్స్ లో కీర్తి జస్వంత్ గోల్డ్ మెడల్, కర్రి లీల ప్రణీత్ రెడ్డి, గోల్డ్ మోడల్ మేడపాటి హర్షవర్ధన్ రెడ్డి, గోల్డ్ మెడల్ నందికోళ్ల ఆశిష్, గోల్డ్ మెడల్ అదేవిధంగా గర్ల్స్ విభాగంలో పెమ్మడ బోయిన సుష్మాంజలి గోల్డ్ మెడల్ సాధించారు. వీరిని స్థానిక సిఆర్సి క్లబ్ ఆవరణలో సిఆర్‌సి ప్రధాన కార్యదర్శి కర్రి అశోక్ రెడ్డి, స్పోర్ట్స్ డైరెక్టర్ నల్లమిల్లి వీరరాఘవ రెడ్డి, మదర్ తెరిసా స్పోర్ట్స్ గ్రాండ్ మాస్టర్ టి అబ్బులు, మేడపాటి రామారెడ్డి, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు కర్రి వెంకటరెడ్డి కీర్తి నాగర్జున్, ప్రియా తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలి

విశాలాంధ్ర - కాకినాడ : పర్యావరణానికి ముప్పు తెచ్చే ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించి ప్రత్యామ్నాయంగా పేపర్, జూట్ సంచులను వాడాలని ప్రముఖ సామాజిక వేత్త, మానికిరెడ్డి హెల్త్ కేర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మానికిరెడ్డి సత్యనారాయణ పేర్కొన్నారు. అంతర్జాతీయ ప్లాస్టిక్ సంచుల రహిత దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగంతో పర్యావరణంపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. దీనిని నివారించడానికి ప్రతి ఒక్కరు, ముఖ్యంగా యువత నడుం బిగించాలన్నారు. గతంలో చిల్లర దుకాణాలు మొదలు పెద్ద పెద్ద వ్యాపార సంస్థల వరకు పేపర్ సంచులను ఉపయోగించేవారని, ఏవైనా ద్రవ పదార్థాలు తీసుకెళ్ళేందుకు గాజు సీసాలు, స్టీల్ వస్తువులు వాడేవారన్నారు. అటువంటిది నేడు ప్లాస్టిక్‌తో తయారు చేసిన సంచులు వినియోగం పెరగడం దురదృష్టకరం అన్నారు. ఉదయం లేచిన దగ్గర నుండి ఆరోగ్యానికి హాని కలిగించే విధంగా కాకా హోటల్ నుండి కేఫ్, రెస్టారెంట్లో కాఫీ, పాలు, చట్నీలు కూరలు, సాంబారు సైతం నాసిరకం కవర్లో ప్యాక్ చేసి ఇవ్వడం పొరపాటుగా మారిందన్నారు. ఒక ప్రక్క ప్రభుత్వం నాసిరకం ప్లాస్టిక్ కవర్లు వాడకం నిషేధించినా కాకినాడ నగరంలో యదేచ్ఛగా ఈ నాసిరకం ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తున్నారన్నారు. కావున వీటి నివారణకు ప్రజలు, యువత ముందుకు రావాలని కోరారు. మన ఆరోగ్యం మన చేతుల్లో ఉందని ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి హోటళ్లకు స్టీల్ బాక్స్‌లు, క్యారేజ్ లు తీసుకెళ్ళాలన్నారు. అలాగే బజారుకు వెళ్ళేటప్పుడు గుడ్డ సంచులను విధిగా తీసుకెళ్ళాలని డా మానికి రెడ్డి సూచించారు. పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగించే ప్లాస్టిక్‌ను నిషేధించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు నడుంబిగించాలని డా మానికి రెడ్డి కోరారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ క్యాంపస్ మీడియా మేనేజర్ మరియు పెదబ్రహ్మదేవం శారదా రామ కృష్ణ సేవా సమితి అధ్యక్షుడు, జాతీయ పర్యావరణ మిత్ర అవార్డు గ్రహీత తోటకూర గంగాధర్ తన పుట్టిన రోజు సందర్భంగా మొక్కలు నాటి ఆదర్శవంతంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా ఎం శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ రోజు అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవం అని తెలియజేస్తూ ప్లాస్టిక్ బ్యాగ్‌ల వాడకాన్ని అందరూ విడనాడాలని భావితరాలకు ప్లాస్టిక్ రహిత సమాజాన్ని అందించేందుకు కృషి చేయాలని అన్నారు. ఆదిత్య యూనివర్సిటీ అడ్మిషన్స్ డైరెక్టర్ డా ఎ రామకృష్ణ మాట్లాడుతూ గంగాధర్ ప్రతి పుట్టిన రోజున మొక్కలు నాటి ఆదర్శంగా నిలవడం అభినందనీయం అని అన్నారు. ఈ సందర్భంగా ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ డా ఎన్ సతీష్ రెడ్డి, ఆదిత్య విద్యా సంస్థల కన్స్ట్రక్షన్ డైరెక్టర్ మేడపాటి భాస్కర చంద్రారెడ్డి, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ పున్నం నాగేశ్వరావు, క్యాషియర్ పెను మల్లు సత్యనారాయణ రెడ్డి, సెక్యూరిటీ సూపర్ వైజర్ డి శివప్రసాద్, పెంటకోట గంగాధర్ ఆదిత్య సిబ్బంది, శారదా రామకృష్ణ సేవా సమితి సభ్యులుగంగాధర్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

ప్లాస్టిక్‌తో మానవాళికి ముప్పు

విశాలాంధ్ర - రాజోలు : ఆధునిక ఆవిష్కరణలు సరికొత్త విధానాలు పద్ధతులతో నేటి కాలంలో మనిషి అభివృద్ధి దిశగా దూసుకుపోతున్నాడు. కాలంతో పోటీ పడుతూ దానికంటే వేగంగా పరుగులు తీస్తున్నాడు. అయితే పర్యావరణాన్ని కాపాడుకోవడం భవిష్యత్తు తరాలకు మంచి వాతావరణం అందించడంలో మాత్రం వెనుకబడి ఉన్నాడు. ముఖ్యంగా విపరీతంగా పెరుగుతున్న ప్లాస్టిక్ వినియోగం డంపింగ్ యార్డ్‌లలో కుప్పలు కుప్పలుగా దర్శనమిస్తున్న ప్లాస్టిక్ వ్యర్థాలు దీనికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవం సందర్భంగా ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాల పై అవగాహన కల్పిస్తూ బుధవారం మలికిపురం మండలం విశ్వేశ్వరాయపురం వివేకానంద ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాల నందు జనవిజ్ఞాన వేదిక మలికిపురం మండల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ మరియు జనవిజ్ఞాన వేదిక మండల శాఖ అధ్యక్షుడు పివివి వర ప్రసాద్ మాట్లాడుతూ నేటి కాలంలో ప్లాస్టిక్ వినియోగం విపరీతంగా పెరిగింది. ప్లాస్టిక్ వినియోగం వల్ల పారిశుద్ధ్య సమస్యలతో పాటు అనారోగ్యాలు కూడా కలుగుతున్నాయని, ప్లాస్టిక్ రేణువులు శరీరంలోకి ప్రవేశించడం వల్ల క్యాన్సర్ ప్రబలుతుందని. కిడ్నీలు చెడిపోతున్నాయి అన్నారు. త్రాగు నీటిని స్టీల్ బాటిల్లో బిందెల్లో భద్రపరుచుకోవాలని, విందు భోజనాల్లో స్టీల్ గ్లాసులను వాడాలని పిలుపునిచ్చారు.

కేంద్ర మంత్రులను కలసిన పుదుచ్చేరి ఎమ్మెల్యేల బృందం

విశాలాంధ్ర - యానాం : కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరిలో ఎన్డీఏ ఎన్ఆర్ కాంగ్రెస్ కలిసి ప్రభుత్వం ఏర్పడ్డా విషయం తెలిసిందే కానీ ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాల గడిచిన కానీ ఇంతవరకు కూటమిలో ఉన్న ఎమ్మెల్యేల నియోజకవర్గాలకు కనీసం అభివృద్ధికి సహకరించకుండా తన ప్రజా సమస్యల్ని మాత్రం ఏ మాత్రం కూడా పట్టించుకోకుండా ముఖ్యమంత్రి ఎన్ రంగస్వామి ఏక పక్షంగా వ్యవహరిస్తున్నారని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి అర్జున్ రాం మేఘ్వాల్ మరియు బీజేపీ ప్రెసిడెంట్ జేపీ నడ్డలను కలిసి తమ ఆవేదనను వ్యక్తం చేశారు. కనీసం ప్రజా ప్రతినిధులకు ఇవ్వవలసిన గౌరవ మర్యాదలునీ సైతం రంగస్వామి పక్కదారి పట్టిస్తున్నారనీ. ముఖ్య మంత్రి రంగస్వామి తన వైఖరి మార్చుకోకపోతే ప్రభుత్వంతో కొనసాగే అవకాశం ఉండదని, ముగ్గురు బీజేపీ ఎమ్మెల్యేలు, ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు మరియు మరో ఇద్దరు బిజెపి నామినేటెడ్ ఎమ్మెల్యేలు కలిసి కేంద్ర మంత్రులకి తెలపడం జరిగింది. ప్రభుత్వ విధి విధానాలు ప్రజా సమస్యలు కోసం పాలన విధానం పనిచేయాలి తప్ప అవినీతి పరులకు కొమ్ముకాస్తు రాష్ట్రాన్ని అవినీతి పాలనల తయారు చేశారు తప్ప ప్రజా సమస్యల్ని మచ్చుకు కూడా పట్టించుకోని ఇలాంటి ప్రభుత్వంతో పనిచేయడం తమవల్ల కాదని అందుకే పార్టీతో కలిసి పనిచేయడానికి నిరకరిస్తున్నట్లు వారు తెలిపారు. దీనిపై సాధ్యమైనంత త్వరగా అధిష్ఠానం నిర్ణయం తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరడం జరిగింది.

ఆదిత్యలో ఫాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

విశాలాంధ్ర - గండేపల్లి : ఆదిత్య యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్ ఆదిత్య లెర్నింగ్ అకాడమీ(ఎఎల్ఎ) ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు జాయ్ ఆఫ్ కంప్యూటింగ్ యూజింగ్ పైథాన్ అనే అంశం పైన ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం ఘనంగా మొదలైంది. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌గా డాక్టర్ ఎం వెంకటేష్, డాక్టర్ ఆర్ సునీత, డాక్టర్ ఏ లక్ష్మణ్ రావు, పి మురళి మరియు బి పవన్ వ్యవహరిస్తారు అని హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎం శ్రీనివాస్ రెడ్డి, ప్రో వైస్ ఛాన్సలర్-అకడమిక్స్ డాక్టర్ ఎస్ రమాశ్రీ, డీన్ స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ డాక్టర్ డోలా సంజయ్ మరియు ఏఐఎంఎల్ డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ ఎం వెంకటేష్ , డిపార్ట్మెంట్ ఫ్యాకల్టీ పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

విశాలాంధ్ర - ముమ్మిడివరం : నగర పంచాయతీ పరిధిలోని నక్కవారి పేటకు చెందిన కుంచే చిరంజీవి 34 పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య పుష్ప కువైట్‌లో ఉంటుంది. ఆమె పంపిన డబ్బులను చిరంజీవి విచ్చలవిడిగా ఖర్చు చేయడంతో ఇద్దరి మధ్య మాటా మాటా పెరిగింది. చిరంజీవి పురుగుల మందు తాగి ఆత్మ హత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.

రాజధాని నిర్మాణానికి పింఛన్ విరాళం

దివ్యాంగుడైన వెంకటేశ్వరరావు చూపిన ఔదార్యం

విశాలాంధ్ర - పి గన్నవరం : మండలంలోని బెల్లంపూడి గ్రామ శివారు తాడాల వారి పాలెంకు చెందిన యర్రంశెట్టి వెంకటేశ్వరరావు అనే దివ్యాంగుడు జూలై నెలకు తాను పొందిన రూ.6,000 పెన్షన్ సొమ్మును అమరావతి రాజధాని నిర్మాణా నికి విరాళంగా అందజేశారు. ఈ విరాళాన్ని చెక్కు రూపంలో పి గన్నవరంలోని క్యాంప్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణకు అందజేశారు. ఈ సందర్భంగా రాజధాని నిర్మాణం కోసం దివ్యాంగుడైన వెంకటేశ్వరరావు చూపిన ఔదార్యాన్ని ఎంఎల్‌ఏ గిడ్డి సత్యనారాయణ అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శిరిగినీడి వెంకటేశ్వర రావు, కార్యదర్శి వాసంశెట్టి కుమార్, మండల అధ్యక్షులు సాదనాల జేడి, పోలిశెట్టి రాజేష్, గ్రామ శాఖ అధ్యక్షులు ఆదిమూలం వెంకటేశ్వరరావు, నాయకులు తాటికాయల శ్రీనివాస రావు, కోట రాజేంద్రప్రసాద్, యర్రంశెట్టి వీరస్వామి, తాటికాయలు బాబ్జి, కర్రి బాబు రావు, షేక్ దొరబాబు, చుట్టగుల్ల కిషోర్, పాల్గొన్నారు.

ప్రధాని పిలుపు పర్యావరణ పరిరక్షణకు మలుపు

విశాలాంధ్ర - ఆలమూరు : మాతృమూర్తి పేరు మీదుగా ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటాలని ప్రధాన మంత్రి మోడీ ఇచ్చిన పిలుపు పర్యావరణ పరిరక్షణకు మేలి మలుపుగా మారనుందని భారతీయ జనతా పార్టీ కొత్తపేట నియోజకవర్గ కన్వీనర్ అయినవిల్లి సత్తిబాబు గౌడ్ వ్యాఖ్యానించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించిన అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమంలో భాగంగా జొన్నాడ బీసీ కళ్యాణ మండపం వద్ద బుధవారం జొన్నాడ గ్రామ ప్రముఖులు మొక్కలను నాటారు. అయినవిల్లి సత్తిబాబు గౌడ్, చెరుకూరి హరి, గొడవర్తి దుర్గాప్రసాద్ (బాబి), గొలుగూరి ఈశ్వర్ రెడ్డి, మేడపాటి వెంకట కృష్ణారెడ్డి, కోమలి శ్రీనివాస్, వీరి కృష్ణ, రేలంగి కొండ, సందీప్, పోలినాటి కుమార్ బాబు, యళ్ళ వినోద్, కోమలి రాజు, ఈసయ్య తమ మాతృమూర్తుల పేరు మీదుగా మొక్కలను నాటారు.

ఉపాధి హామీ వేతనాలు చెల్లించాలి

విశాలాంధ్ర - కరప : ఉపాధి హామీ కూలీలకు చెల్లించవలసిన వేతనాలను తక్షణమే చెల్లించి ఆదుకోవాలని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు టేకుమూడి ఈశ్వరరావు ఉపాధి కూలీలతో ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గొర్రెపూడిలో ఉపాధి కూలీలకు పనులు కల్పించాలని అదేవిధంగా కరప మండలంలో మే నెలలో పనిచేసిన ఉపాధి కూలీలందరికీ వేతన బకాయిలు తక్షణమే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో కే అప్పారావుకి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

మోటార్ వర్కర్స్ డే వేడుకలు

విశాలాంధ్ర - పి గన్నవరం : మండలంలోని పోతవరం గ్రామంలో సూర్యచంద్ర మోటార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వరల్డ్ టూ వీలర్ మెకానిక్స్ డే వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలను పుర స్కరించుకొని మోటార్ మెకానిక్ వర్కర్స్ యూనియన్ సభ్యులు పి గన్న వరం మూడు రోడ్ల కూడలి నుండి పోతవరం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ వేడుకలలో పి గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ గాట్లీబ్ డైమ్లర్ అనే మహనీయుడు ద్విచక్ర వాహనాన్ని సృష్టించి నేడు ఎంతోమందికి ఉపాధి కల్పించారని అన్నారు. ద్విచక్ర మెకాని కర్లకు బ్యాంకురుణాలు పొందే సదుపాయం కల్పిస్తామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో పి గన్నవరం మండలపరిషత్ అధ్యక్షురాలు గనిశెట్టి నాగ లక్ష్మి శ్రీనివాస్, సర్పంచ్ నాగమణి, జనసేన జిల్లా ఉపాధ్యక్షుడు శిరిగినీడి వెంకటేశ్వర రావు, కార్యదర్శి వాసంశెట్టి కుమార్, మండల అధ్యక్షుడు సాదనాల వేంకట సత్యనారాయణ, నాయకులు శ్రీని వాస్, కొమ్మూరి మల్లిబాబు, ఆదిమూలం సూర్య నారాయణ, టు వీలర్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం అధికారులకు కమిషనర్ సూచన

విశాలాంధ్ర - కాకినాడ : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవసరమైన అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని కాకినాడ నగర పాలక సంస్థ కమిషనర్ జే వెంకటరావు అధికారులను ఆదేశించారు. డయేరియా, డెంగీ, మలేరియా వంటి వ్యాధులను నియంత్రించేందుకు తీసుకోవలసిన చర్యలపై ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ ప్రజారోగ్య విభాగాలకు చెందిన అధికారులతో బుధవారం కమిషనర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు తోపాటు వివిధ విభాగాధిపతులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ప్రజారోగ్య పరిరక్షణ కోసం తీసుకోవలసిన చర్యలపై ఆయా శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని కమిషనర్ సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య సేవలను మరింత మెరుగుపరిచే క్రమంలో వాహనాల మరమ్మత్తులు, డంపర్ బిన్ల రిపేర్లు, అవసరమైన పరికరాలు సమకూర్చుకోవడానికి సంబంధించి అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. సర్కిల్ వారిగా జరుగుతున్న పూడికతీత పనులపై కమిషనర్ సమీక్షించారు. ఎక్కడైనా అసంపూర్తిగా ఉంటే వాటిని వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. కల్వర్టను పరిశుభ్రం చేసే అంశంపై మరింత ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల ప్రభావం ఉంటే ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు అవసరమైన సేవలు అందించేలా సిద్ధంగా ఉండాలన్నారు. ఈ అంశంపై 24 గంటలూ పనిచేసేలా టోల్ ఫ్రీ నెంబర్ను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. టోల్ ఫ్రీ నెంబర్ 1800 4255 990 నెంబర్‌కు ప్రజలు కాల్ చేసి సమస్య ఉంటే తెలియజేయవచ్చునన్నారు. ఈ సమన్వయ సమావేశంలో ఎస్ఈ పి సత్యకుమారి, స్మార్ట్ సిటీ సూపరింటెండెంట్ ఇంజనీర్ వెంకటరావు, ఎంహెచ్ఓ డాక్టర్ పృద్వి చరణ్, ఈఈ మాధవి, డిప్యూటీ సిటీ ప్లానర్ హరిదాస్, ఏసీపి నాగశాస్త్రులు, డిఈలు, ఏఈలు ఆయా విభాగాల అధికారులు పాల్గొన్నారు.

నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి

ఐఎఫ్‌టీయూ డిమాండు

విశాలాంధ్ర - జగ్గంపేట : మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ఎస్‌కె మదర్, టైల్స్ వర్కర్స్ యూనియన్ జాతీయ నాయకులు రామ్ సింగ్ డిమాండు చేశారు. జగ్గంపేట స్టాలిన్ భవన్‌లో బుధవారం సాయంత్రం కార్మిక సంఘ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైస్ మిల్, హమాలి, టైల్స్ వర్కర్స్ వలస కార్మికుల సమస్యలపై ఐఎఫ్‌టియు రాజీలేని పోరాటాలు చేస్తుందన్నారు. ఐఎఫ్‌టియు జాతీయ ప్రధాన కార్యదర్శి అమరుడు ముక్తర్ పాషా ఏర్పాటు చేసిన టైల్స్ వర్కర్స్ యూనియన్ మూడున్నర దశాబ్దాలుగా రాష్ట్రంలోని జగ్గంపేట, నూజివీడు ప్రాంతాలలో పాటు, తెలంగాణ రాష్ట్రంలోని మహబూబాబాద్, భద్రాద్రి, కొత్తగూడెం జిల్లాల్లో టైల్స్ వర్కర్స్ హక్కుల కోసం, వేతనాల కోసం, చట్టబద్ధ సౌకర్యాల కోసం పోరాడుతుందన్నారు. అమరుల ఆశయాల పయనిస్తూ కార్మిక హక్కుల కోసం చట్టాల అమలు కోసం సంఘటితంగా పోరాడాలని రామ్ సింగ్, మదర్ కోరారు. ఈ సమావేశంలో ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు చీకట్ల వెంకటేశ్వరరావు, ఎన్ వరదరాజు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు వి చిట్టిబాబు, వి భీమశంకర్, కే లక్ష్మి పాల్గొన్నారు.

బంద్‌ను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - రాజోలు : నీట్ పరీక్షల్లో జరిగిన అవకతవకల పై విచారణ జరిపి దోషులను శిక్షించాలని పలు డిమాండ్లతో జూలై 4వ తేదీన జరిగే దేశవ్యాప్త విద్యాసంస్థల బందును విజయవంతం చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం మలికిపురంలో ఎఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ వివిధ విద్యార్థి సంఘాల సమావేశం జరిగింది. పలువురు మాట్లాడుతూ విద్యార్థులకు నష్టపరిహారం ఇవ్వాలని, విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రాథమిక పాఠశాలలను ఎత్తివేయరాదనీ, ఫీజులు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో దేవ రాజేంద్ర ప్రసాద్, రాపాక మహేష్, తాడి రవీంద్ర, నక్కా సంజయ్, తాడి. సహదేవ్, చందు ఉండ్రు ప్రశాంత్, రోహిత్, మణికంత, ఉదయ్, రషీద్, ఎఐవైఎఫ్ వెంకట్ పాల్గొన్నారు.

వ్యాధులు ప్రబలకుండా చర్యలు

విశాలాంధ్ర - రాజానగరం : ప్రస్తుత వాతావరణం పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని డయేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి కె.వాసు దేవరావు అన్నారు. మండలంలోని పల్లకడియం గ్రామంలోని జడ్పీహె చ్ఎస్, ఎంపీపీ - 1,2 పాఠశాలలను బుదవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డయేరియా వ్యాపిస్తున్న సందర్భం లో విద్యార్థులు చేతులు పరిశుభ్రంగా కడుకోవాలని, తాగునీరు విషయంలో పలు జాగ్రత్తలు తీసుకువాలన్నారు.ఎటువంటి అనుమానం ఉన్న పాఠశాల ప్రధానోపాధ్యాయులకు తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు త్రాగునీరు వేడిచేసి ఇవ్వాలని అలాగే పాఠశాల పర్యావరణం నీరు నిలవ లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.విద్యార్థులకు భోజనం వండి పరిసరాలు శుభ్రంగా ఉంచాలని అలాగే ఎండిఎం సిబ్బంది కూడా పాత్రలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు.పరిసరాలు ఎప్పటికప్పుడు బీచింగ్ చల్లి దోమలు ఈగలు రాకుండా చూడాలని పాఠశాల సిబ్బం దికి చెప్పారు. తరగతులు వారీగా తరగతి గదులకు వెళ్లి విద్యార్థులను పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి-2 జ్యోతి ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తాం

మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు

విశాలాంధ్ర - తాళ్ళపూడి : రైతు సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర జల వనరులు శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. బుధవారం ఉదయం తాళ్లపూడి మండలం తాడిపూడి ఎత్తిపోతల పథకం ద్వారా ఆయకట్టు రైతాంగానికి ఈ సీజన్ కు సాగునీరు విడుదల చేసేరు. కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటే శ్వ ర రావు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు రైతులకు సాగునీటిని అందించే కార్యక్రమంలో పంప్ హౌస్‌లో మొదటిగా పూజలు చేసిన అనంతరం గోదావరి నదికి హారతులు పట్టి మోటార్ స్విచ్ఆన్ చేశారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా భవిస్తూ, ముందుగా ఇరిగేషన్ కు సంభందించిన అంశాలకు ప్రధాన్యత నిస్తూ ప్రభుత్వం ముందు కెళుతుందన్నారు. గత ప్రభుత్వ హయంలో ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్వహణ, కాలువలలో పూడిక తీత పనులకు తగిన మరమ్మత్తులు చెయ్యకపోవడం వల్ల శివారి భూములు వరకు సాగునీరు అందించే క్రమంలో ఇబ్బందులు ఎదురైన విషయాన్ని మంత్రి ప్రస్తావించారు. రానున్న రోజుల్లో సాగు చేసే ప్రతి ఎకరాకు సజావుగా నీరు అందేలా చర్యలు చేపడతామన్నారు. తాడిపూడి పంపింగ్ స్కీన్ ద్వారా 14 మండలాలకు చెందిన 135 గ్రామాల్లోని రైతాంగానికి కాలువల ద్వారా 2 లక్షల 6 వేల ఎకరాలకు సాగునీటిని సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఇందులో పంపింగ్ స్కీం ద్వారా 1,38,000 ఎకరాలకు కాలువల ద్వారా సాగునీరు మెట్ట ప్రాంతంలో ఉన్న 68 వేల ఎకరాలకు సబ్ లిఫ్టుల ద్వారా సాగునీటిని అందిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. మంత్రి డా. నిమ్మల రామానాయుడు స్థానిక శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు స్థానిక ప్రజాప్రతినిధులు అధికారంతో కలిసి మంత్రి పూజాధి కార్యక్రమాలను నిర్వహించి అనంతరం తాడిపూడి ఎత్తిపోతల పథకం తాగు నీటి కాలువలకు నీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు, సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, ఇరిగేషన్ ఎస్.ఈ. శ్యాం ప్రసాద్, ఇరిగేషన్ ఏ పి స్టేట్ అడ్వైజర్ ఎన్. వెంకటేశ్వర రావు, ఇ ఇ లు దేవ ప్రకాష్, ఏసుబాబు, సుజాత, ఎమ్మెల్యే ముప్పిడి తో పాటు జె.వి.ఎస్ చౌదరి, కంటమణి రామకృష్ణ, అల్లూరి విక్రమాదిత్య, తాళ్ళపూడి మండల టీడీపీ అధ్యక్షుడు నామన పరమేశ్వరరావు, పైడి మెట్ట ఎత్తి పోతల పథకం అధ్యక్షులు ముళ్ళపూడి శ్రీరామ చంద్ర మూర్తి, సభ్యులు గన్నిన సత్తిబాబు, కోటారు వెంకట్రావు, యువగలం నాయకులు సత్యేంద్ర, భరత్ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

విశాలాంధ్ర - గండేపల్లి : జిల్లా కలెక్టర్ సగిలి షాన్ మోహన్ ఆదేశాలు మేరకు బుధవారం గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం వారు సంయుక్త ఆధ్వర్యంలో బాల్యవివాహాలు , అతిసారం పై గ్రామ ప్రజలకు కళాజాత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా ఐసీడీస్ ప్రాజెక్ట్ జగ్గంపేట సిడిపివో యమ్ పూర్ణిమ, ఎంఈఓ హెచ్ నాయక్, గ్రామ సర్పంచ్ బలిరెడ్డి వరలక్ష్మి గంగరాజు విచ్చేశారు. సిడిపిఓ మాట్లాడుతూ బాలికలను చదివిద్దాం అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించుకోవలని, ముఖ్యంగా తల్లిదండ్రులు బాలలపై ప్రత్యేక శ్రద్ధ కనపరచాలని, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. బాల్య వివాహం అంటే అమ్మాయికి 18 సంవత్సరాలు నిండకుండా బాల్య వివాహం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోక్సో చట్టం ప్రకారం అబ్బాయి మీద చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ముఖ్యంగా అతిసారం వంటి వ్యాధులు బారిన పడకుండ పరిసరాల పరిశుభ్రత పాటించాలని తరచూ చేతులు శుభ్రంగా కడుగుతూ వుండాలి అని, కాచి చల్లార్చిన నీరు మాత్రమే తాగదానికి ఉపయోగించుకుని తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలియజేసారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ ఉచిత సర్వీస్ నెంబర్ 1098 లేదా పోలిస్ 100కి ఫోన్ చేసి సమాచారం తెలియజేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి దుర్గా రాణి, ఐసిడియస్ సూపర్ వైజర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి సుధా మాధురి, ఎ నాగపార్వతి, పంచాయతీ, పాఠశాల సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, ఆశ వర్కర్లు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

10న డిమాండ్స్ డే

జయప్రదం చేయాలని పిలుపు

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం సిఐటియు కార్యాలయం వద్ద జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జి దుర్గాప్రసాద్ అధ్యక్షత వహించగా, ప్రధాన కార్యదర్శి నూకల బలరాం, కోశాధికారి కృష్ణవేణి, కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు. నూకల బలరాం మాట్లాడుతూ లోక్ సభ, ఏపీ అసెంబ్లీ ఎన్నికలు జరిగి కేంద్రంలో రాష్ట్రంలో నూతన ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. కేంద్రంలో, రాష్ట్రంలో గత ప్రభుత్వాలు కార్మికులకు వ్యతిరేకంగా కార్పొరేట్లకు అనుకూలంగా పనిచేశారనీ, ప్రజలు కేంద్రంలోని బిజెపికి బలాన్ని బాగా తగ్గించారనీ, గత ఐదేళ్ల జరిగిన కార్మిక కర్షక ఉద్యమాల పోరాటాల ఫలితంగానే బిజెపి ఎంపీ స్థానాలు తగ్గాయని, చావు తప్పి కన్ను లొట్ట పోయినట్లు కేంద్రంలో బిజెపి ఇతరుల మద్దతు ప్రభుత్వం ఏర్పాటు చేయవలసి వచ్చిందని, కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి తన పాత విధానాల్ని కొనసాగించడానికి చేయించుకుందని అన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీ కరణ ఇప్పుడే చేయము అంటూనే ఒక పక్కన క్యాబినెట్ మంత్రి కిషన్ రెడ్డితో ప్రైవేటీకరణ తప్పదని మాట్లాడిస్తున్నారని అన్నారు. ఎన్నికల అనంతరం లేబర్ కోడ్‌లను అమలు చేసే ఉత్తర్వులను జారీ చేయడానికి సిద్ధపడుతున్నది అని తెలుస్తుంది. లేబర్ కోడలు అమలు జరిగితే ఉన్న చట్టాల సారమంతా పోతుందని సమ్మెలు చేయడం కూడా సాధ్యం కాదని, పని వేళాలు పెంచడం, ఉన్న హక్కులు తొలగించడం, జీతాలు పెంచకపోవడం, నిర్బంధాన్ని తీవ్రతను చేయటం యాజమాన్యానికి తేలిక అవుతుంది అన్నారు. దీనికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్‌లు అమలు చేయరాదని హెచ్చరించడానికి, కార్మిక హక్కులను సాధించడానికి డిమాండ్స్ డేని జయప్రదం చేయాలి. పార్లమెంట్లోనూ, బయట కార్మిక వర్గం పోరాటానికి ఇది అనుకూలమైన సమయం దానికి సిద్ధపడాలని కార్మిక వర్గానికి సిఐటియుగా పిలుపునిచ్చారు. లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి. ప్రైవేటీకరణను, జాతీయ నగదు బదిలీకరణ పథకంలను ఆపాలి. అంగనవాడి, ఆశ, మధ్యాహ్న భోజన పథకం, నేషనల్ హెల్త్ మిషన్, సమగ్ర శిక్ష, వెలుగు, మెప్మా, ఉపాధి హామీ, నీకు, ఆయుష్, సేంద్రీయ వ్యవసాయం, 108, 104 తదితర అన్ని పథకాల కార్మికులను ప్రభుత్వం కార్మికులుగా గుర్తించాలి. వారికి కనీస వేతనాలు చెల్లించాలి, వారి కనీస వేతనం మరియు పెన్షన్ లాంటి సామాజిక భద్రత సౌకర్యాలు కల్పించాలి. కనీస వేతనం నెలకు 26000 చొప్పున నిర్ణయించి అమలు చేయాలి. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ పథకాలను తిరిగి ప్రారంభించాలి. ఇప్పటివరకు ఉన్న పెండింగ్ క్లైములు పరిహారం తక్షణమే చెల్లించాలి. ఓల్డ్ పెన్షన్ స్కీమును అమలుచేయాలి. నూతన పెన్షన్ స్కీమును రద్దు చేయాలి. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను పూర్తి సామర్థ్యంతో నడపాలి. విశాఖ స్టీల్ ప్లాంట్ రక్షణకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. ట్రాన్స్పోర్ట్ కార్మికులకు ఉరితాడుగా మారనున్న భారత న్యాయ సంహిత చట్టాన్ని రద్దు చేయాలి. కంద, కొబ్బరి ఒలుపు అండ్ దింపు, ట్రాన్స్పోర్ట్ మరియు ఇతర కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్స్ చేసారు. మండల తాసిల్దార్ కార్యాలయాల వద్ద ధర్నా చేసి వినతి పత్రాలు అంద చేయాలి. నూకల బలరాం తెలిపారు.

వెండితెర ఇలవేల్పు ఎస్వీరంగారావు : ఎమ్మెల్యే పంతం

విశాలాంధ్ర - కాకినాడ : విశ్వనట చక్రవర్తి ఎస్వీ రంగారావు జయంతి సందర్భంగా ఆంధ్ర కాపు సద్భావన సంఘం అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి ఏసుదాసు ఆధ్వర్యంలో స్థానిక ఐదు బిల్డింగ్ సెంటర్ నందు గల ఎస్వీఆర్ కాంస్య విగ్రహానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం వెంకటేశ్వరరావు(నానాజీ) స్వహస్తాలతో ఎస్వీఆర్ కాంస్య విగ్రహానికి గజమాల ధరింపచేశారు. తదుపరి పెద్దలందరూ జోహార్ ఎస్వీఆర్ జోహార్ ఎస్వీఆర్, అంటూ నినాదాలు చేస్తూ పూలాభిషేకం చేశారు. కాకినాడ రూరల్ శాసన సభ్యులు పంతం నానాజీ, వాసిరెడ్డి ఏసుదాస్ మీడియాతో మాట్లాడుతూ తెలుగు సినీ జగత్తులో తన కంటూ ఒక ప్రత్యేకతను సృష్టించుకున్న మహానటుడు, దుర్యోధనుడు, ఘటోత్కచుడు, యముడు, కీచకుడు, రావణాసురుడు, భీముడు ఏ పౌరాణిక పాత్రలోనైనా ప్రేక్షకులను మెప్పించగలిగే మహోన్నతుడు ఎస్వీ రంగారావు. మూడు దశాబ్దాలుగా 300 చిత్రాలకు పైగా నటించి విశ్వనట చక్రవర్తిగా పేరుగాంచిన మహానటుడు వెండి తెర ఇలవేల్పు ఎస్వీ రంగారావు అంటూ కొనియాడారు. తదుపరి రంగస్థలం నటీమణులకు రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ చేతుల మీదుగా చిత్తజల్లు కృష్ణవేణి (కాకినాడ), దువ్వూరి శేషు కుమారి (కాకినాడ), కుమారి విజయ (సోనీ) (కాకినాడ), గన్ని నాగేశ్వరి (పిఠాపురం), మహంతి రమణ (తణుకు), డాక్టర్ శిరీష (కాకినాడ)ను పూలమాల, దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బసవా ప్రభాకరరావు, తుమ్మలపల్లి రమేష్, జగ్గంపేట జనసేన ఇంచార్జ్, మాధవరపు పట్టాభి రామయ్య, బాజి బోయిన వెంకటేష్ నాయుడు, సిద్దు నూకరాజు, మాధవరపు తిరుమలరావు, అడపాప్రకాష్ నాయుడు, రామదేవు సీతయ్య దొర, భావిశెట్టి ప్రసాద్, తుమ్మల పద్మజాలక్ష్మి, బిజెపి స్పోక్స్ పర్సన్, భావిరెడ్డి నిరంజన్ నాయుడు, కర్ణాసుల సత్యనారాయణ, బలరాం, సత్యనారాయణ, దొడ్డిపట్ల అప్పారావు, పేర్ని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.